# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | గురువారం 3 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో ఈడీ సోదాలు



2 లో

సిక్కింలో 40 ప్రమాదకర

## సరస్సులు గుర్తింపు



2 లో

మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో

## సీఎం రేవంత్ రెడ్డి భేటీ



న్యూఢిల్లీ: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026-2026)కు హాజరు కావాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రిని ఆహ్వానించారు. భారత్ ఫ్యూచర్ సిటీ లో డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే డిఫెన్స్ ఎక్స్‌పో 2026 (ణవటవఅెవ జుఇజూశీ 2026)ను ప్రారంభించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.మహబూబ్ నగర్ జిల్లా(మీఘ్రఘుఎబఎఘుస్ర్ఘుతీ ణఅర్‌తీఅవ్)లోని దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల ఆధ్వర్యంలో చేపట్టనున్న డీఆర్డీఎల్ ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించాలని, ఎకరానికి కాకుండా మొత్తం వివరాలు2లో..

## ఉత్తరాంధ్రను
# తడిపిన గోదారమ్మ..

- పాయకరావుపేట వద్ద ం జలహారతి పట్టిన సీఎం చంద్రబాబు
- పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు చేరిన గోదావరి జలాలు
- పాయకరావుపేట వద్ద నీటికి సాష్టాంగ నమస్కారం చేసిన సీఎం చంద్రబాబు
- తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5 లక్షల మందికి తాగునీరు
- పలు నదులు, కొండలను దాటుతూ నిర్మించిన కాలువ ఒక ఇంజనీరింగ్ అద్భుతం
- భవిష్యత్తులో 8 లక్షల ఎకరాలకు నీరందించడమే



2 లో

## జై కొట్టు.. జోష్ కొట్టు

జనసేన యువత!

- జనసేన యువజన విభాగానికి 'జై కొట్టు'గా నామకరణం
- పిఠాపురంలో లోగోను ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్




కాకినాడ జిల్లా, సెప్టెంబర్ 2: జనసేన పార్టీ యువజన విభాగానికి 'జై కొట్టు' అనే పేరును ఖరారు చేశారు. ఈరోజు(బుధవారం) కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో 'జై కొట్టు' లోగోను రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. యువజన విభాగం ఆవిష్కరణ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆడియో సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గత రెండు మూడు నెలలుగా ఆరోగ్య సమస్యల కారణంగా పవన్ కల్యాణ్ పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపారు. అయితే ఆయన ఎక్కడ ఉన్నా ప్రజల గురించి ఆలోచిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో జనసేన పార్టీ కీలకంగా వ్యవహరించిందని తెలిపారు. నియంత జగన్‌ను ఎదుర్కొని కూటమి విజయానికి జనసేన పనిచేసిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

రామమందిర ట్రస్టులో

## కీలక మార్పులు..

అయోధ్య రామమందిర ట్రస్టులోకి కొత్త సభ్యులు

విరాళాల అవకతవకల ఆరోపణల నేపథ్యంలో పరిపాలన పునర్వ్యవస్థీకరణ

చివరి దశకు చేరుకున్న ట్రస్టు తొలి సీఈఓ నియామకం ప్రక్రియ

ఆలయ నిర్వహణ, ఆర్థిక వ్యవహారాల కోసం సీఈఓ పోస్టు ఏర్పాటు



2 లో

ఎక్స్‌పైర్ అయిన క్లోరోఫిన్

## టాబ్లెట్లు.. చిన్నారి మృతి



పోలవరం జిల్లా: ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మలేరియా నివారణలో భాగంగా గ్రామస్థులకు పంపిణీ చేసిన టాబ్లెట్లు వేసుకున్న తర్వాత పలువురు అస్వస్థతకు గురయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో ఓ ఏడేళ్ల చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామంలో మలేరియా ఉందన్న సమాచారంతో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్థులకు మలేరియా వైద్య బృందం క్లోరోక్విన్ టాబ్లెట్లులపంపిణీ చేసినట్లు సమాచారం. అయితే ఆ టాబ్లెట్లు ఎక్స్‌పైర్ అయినవిగా ఉన్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారుటాబ్లెటుతీసుకున్న అనంతరం సుమారు 75 నుంచి 100 మంది వరకు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. వీరిలో చిన్నారులు కూడా ఉన్నారు. పరిస్థితి విషమించడంతో పలువురిని ట్రాక్టర్ల ద్వారా ఎటపాక మండలం లక్ష్మీపురం పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యుల కొరత ఉండటంతో మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం పలువురు చిన్నారులకు భద్రాచలంల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నలుగురు చిన్నారులకు చికిత్స కొనసాగుతుండగా.. వారిలో మడివి జమున అనే ఏడేళ్ల బాలిక చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన పద్దం రోజా అనే వివరాలు2లో..

## ఉత్తరాంధ్రకు ఇక జలకళ!

రైతుల కలను నిజం చేస్తున్నాం: మంత్రి లోకేశ్

పోలవరం ఎడమ కాలువకు గోదావరి జలాలు విడుదల సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్య

కాలువ ద్వారా 2.87 లక్షల ఎకరాల ఆయకట్టుకు లబ్ధి

ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో ఎడమ కాలువ అనుసంధానం

పరిశ్రమలతో పాటు సాగునీరు అందించి అభివృద్ధి చేస్తామన్న లోకేశ్



పోలవరం :ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభుత్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారుపోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర వివరాలు2లో..

## డీఎంకే కేసులన్నీ ఎత్తివేస్తాం..

సీఎం విజయ్ కీలక హామీ

రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన ఇసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం

గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు

సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట

ప్రజల్లో విశ్వాసం పెంచేందుకే ఈ నిర్ణయమన్న సీఎం విజయ్

నీట్, ఎన్‌ఎల్‌సీ నిరసనకారుల కేసులపైనా కొనసాగుతున్న డిమాండ్లు



తమిళనాడు: స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీపై తమిళనాడు సీఎం విజయ్ విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన రైతులు, ఉపాధ్యాయుల పట్ల అమానవీయంగా ప్రవర్తించారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం వారిపై పెట్టిన కేసులను పూర్తిగా ఎత్తివేస్తామని విజయ్ ఈ సందర్భంగా ప్రకటించారు. అసెంబ్లీలో సమావేశాల్లో భాగంగా సీఎం ఈ విషయాన్ని వెల్లడించార"మే 2021- 2026 మధ్య సిప్కాట్ పారిశ్రామిక అభివృద్ధి, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రైతులు ఉపాధ్యాయులపై అనేక కేసులు నమోదయ్యాయి. అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్లే ఆ కేసులను ఎత్తివేయాలని నిర్ణయించుకున్నాం. మా ప్రభుత్వం రైతులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకు అండగా నిలుస్తుంది. ఇటువంటి చర్యల వల్ల సామాన్య ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది" అని విజయ్ పేర్కొన్నారుప్రపంచవ్యాప్త వివరాలు2లో..

కష్టకాలంలో

## భారత్ చేయూత..

భారత్, చైనా సాయానికి బాలేన్ షా కృతజ్ఞతలు

తొలిరోజు నుంచే పరిస్థితిని అంచనా వేశారని వెల్లడి

మారుమూల ప్రాంతాలకు భారత నిపుణులు చేరుకున్నారని వ్యాఖ్య

నేపాల్ వరదల్లో 1,127కి చేరిన మృతుల సంఖ్య

4,858 మంది ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది



నేపాల్:నేపాల్‌లో భారీ వరదలు, కొండచరియల విరిగిపడటంతో తీవ్ర నష్టం జరిగిన వేళ భారత్ అందించిన సకాల సాయంపై ఆ దేశ ప్రధాని బాలేన్ షా వివరాలు2లో..

### మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో
## సీఎం రేవంత్ రెడ్డి భేటీ

మొదటి పేజి తరువాయి

భూమికి సంవత్సరానికి కేవలం రూ. 1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని చెప్పారు.ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాజ్ నాథ్ తో చర్చించారు. విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూ సేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్ కి వివరించి, రక్షణ శాఖ కోరినట్లు మొత్తం 1500 ఎకరాలు కోరినందున, మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు ముఖ్యమంత్రి అంగీకారించారు.

### ఎక్స్‌పైర్ అయిన క్లోరోఫిన్
## టాబ్లెట్లు.. చిన్నారి మృతి

మొదటి పేజి తరువాయి

బాలిక కూడా కొద్ది రోజుల క్రితం మృతి చెందినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. నిన్న నలుగురు చిన్నారులు స్పృహ కోల్పోవడంతో వారిని హుటాహుటిన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అస్వస్థతకు గురైన పిల్లలందరినీ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.ఒకేసారి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, చిన్నారులు అస్వస్థతకు గురికావడంతో గొల్లగుప్ప గ్రామంలో ఆందోళన నెలకొంది. టాబ్లెట్ల పంపిణీ, వాటి గడువు, అస్వస్థతకు కారణాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారి మృతి, పలువురు అస్వస్థతకు గురైన ఘటనపై పోలవరం జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎక్స్‌పైరీ మందులు పంపిణీ చేశారన్న ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## డీఎంకే కేసులన్నీ ఎత్తివేస్తాం..

మొదటి పేజి తరువాయి

సంక్షోభంలోనూ భారత్ పురోగమనకాగా, ఇటీవల నీట్ పరీక్షకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులు, ఆందోళనకారులపైనా కేసులను ఉపసంహరించుకోవాలని సీపీఐ పార్టీ విజయ్‌ని కోరింది. అటు, నెయ్వేలి లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్ఎల్‌సి)కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన వారిపై నమోదు చేసిన కేసులను వెనక్కి తీసుకోవాలని పీఎంకే విజ్ఞప్తి చేయడం గమనార్హం. అయితే, దీనిపై టీవీకే ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు.

## ఉత్తరాంధ్రకు ఇక జలకళ!

మొదటి పేజి తరువాయి

రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకురావడంతో పాటు, పాడిపంటలకు అవసరమైన సాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. సమగ్రాభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధి అనే లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

### రామమందిర ట్రస్టులో
## కీలక మార్పులు..



అయోధ్య:అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. బుధవారం నిర్వహించిన సమావేశంలో ట్రస్టుకు ముగ్గురు కొత్త సభ్యులను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా, ఆలయ నిర్వహణ కోసం తొలిసారిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నియామకాన్ని కూడా త్వరలోనే పూర్తి చేయనున్నారునూతనంగా నియమితులైన సభ్యుల్లో ఢిల్లీకి చెందిన మహేశ్ భగచంద్కా, అయోధ్యకు చెందిన మదన్ మోహన్ పాండే, షికోహాబాద్ వాసి నిర్మలా యాదవ్ ఉన్నారు. వీరిలో మహేశ్ భగచంద్కా, దివంగత విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అగ్రనేత అశోక్ సింఘాల్‌కు సమీప బంధువు కావడం గమనార్హంట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేయడం, మరో సభ్యుడు విమలేంద్ర మోహన్ మిశ్రా కన్నుమూయడంతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది ఆరంభంలో ఆలయ విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు ట్రస్టు పునర్వ్యవస్థీకరణకు పూనుకుంది. ఇందులో భాగంగానే ఈ తాజా నియామకాలు జరిగాయి.ఆలయ దైనందిన కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలను మరింత వృత్తిపరంగా నిర్వహించేందుకు తొలిసారిగా సీఈఓ పదవిని అందుబాటులోకి తెచ్చారు. ఈ పోస్టుకు సుమారు 5,500కు పైగా దరఖాస్తులు రాగా, త్రిసభ్య ఎంపిక కమిటీ ముగ్గురి పేర్లను ట్రస్టుకు సిఫార్సు చేసింది. వీరిలో ఒకరిని సీఈఓగా ఎంపిక చేసే ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. బహుశా సెప్టెంబరు 3వ తేదీన సీఈఓ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# సిక్కింలో 40 ప్రమాదకర సరస్సులు గుర్తింపు

**సిక్కింను వెంటాడుతున్న హిమ సరస్సుల ముప్పు**
**రాష్ట్రంలో 40 ప్రమాదకర సరస్సులను గుర్తించిన అధికారులు**
**వీటిలో 7 అత్యంత ప్రమాదకరమని హెచ్చరిక**
**నేపాల్ వరదల నేపథ్యంలో అప్రమత్తమైన యంత్రాంగం**
**సరస్సులపై శాస్త్రీయ అధ్యయనం ప్రారంభించిన ప్రభుత్వం**



పొరుగు దేశం నేపాల్‌లో హిమ సరస్సుల ఆకస్మిక ఉప్పెన (గ్లేసియల్ లేక్ ఔట్‌బరస్ట్ ఫ్లడ్) సృష్టించిన పెను విషాదం నేపథ్యంలో సిక్కిం రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న 40 హిమ సరస్సులను జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం గుర్తించింది. వీటిలో ఏడు సరస్సులను 'అత్యంత ప్రమాదకర' జాబితాలో చేర్చారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం హైఅలర్ట్ ప్రకటించి, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించింది.ఈ ప్రమాదకర సరస్సులలో కొన్ని సముద్ర మట్టానికి సుమారు 17,000 అడుగుల ఎత్తులో ఉన్నాయి. వీటిలో ఏ ఒక్కటి గట్టు తెంచుకున్నా భారీ విపత్తు సంభవించే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ తాంబే మాట్లాడుతూ, కొన్ని సరస్సులపై ఇప్పటికే శాస్త్రీయ అధ్యయనం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సరస్సుల లోతు, నీటి నిల్వ సామర్థ్యం, మంచు కురిసే విధానం, కొండచరియలు విరిగిపడే ముప్పు వంటి అంశాలను నిపుణులు అంచనా వేస్తున్నారని ఆయన వివరించారు.ఆగస్టు 26న నేపాల్‌లో హిమ సరస్సు విచ్ఛిన్నం కావడం వల్ల సంభవించిన వరదల్లో ఇప్పటికే 1,100 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 4,000 మంది గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో సిక్కింలో అటువంటి విపత్తు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం పటిష్ఠమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది.

## ఉత్తరాంధ్రను ముద్దాడిన గోదారమ్మ..



ఉత్తరాంధ్ర దశాబ్దాల కల సాకారమైంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకాయి. ఈ చారిత్రక ఘట్టానికి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి, పవిత్ర జలాలను శిరస్సున చల్లుకున్నారు. అనంతరం నేలపై సాష్టాంగ ప్రమాణం ఆచరించి, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన క్షణాన తన కృతజ్ఞతను చాటుకున్నారు. ఓ దశలో కాలువ నుంచి నీరు ప్రవహిస్తుంటే, చంద్రబాబు మెడలోని పచ్చ కండువా తీసి గాల్లో గిరగిరా తిప్పి తన ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి మిగతా నేతలు, రైతులు కూడా తమ కండువాలను గాల్లో ఊపుతూ హర్షం వెలిబుచ్చారుఅంతకుముందు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రెగ్యులేటర్ బటన్ నొక్కి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోకి గోదావరి నీటిని విడుదల చేశారు. పాయకరావుపేట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ సీఎం రమేశ్ తదితరులు హాజరయ్యారుపోలవరం జలాల ప్రయాణం ఒక అద్భుతమైన ఇంజనీరింగ్ విన్యాసం. తూర్పు కనుమలను తొలిచి, ఏలేరు, పంపా, తాండవ, వరాహా, శారద వంటి నదులను దాటుకుంటూ ఈ కాలువను నిర్మించారు. కొన్ని చోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు నిర్మించగా, ఏలేరు నది గర్భం కింద నుంచి సైఫన్ ద్వారా నీటిని తరలించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. ఈ కాలువను ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానం చేయడం ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరాయిఈ ప్రాజెక్టుతో తొలి దశలో అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో ఈడీ సోదాలు

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ బెట్టింగ్ సంస్థ పరిమ్యాచ్‌తో పాటు మరికొన్ని సంస్థలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం పలు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించింది. పేమెంట్ కంపెనీలు, చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు), కంపెనీ సెక్రటరీలకు (సీఎస్‌లు) సంబంధించిన కార్యాలయాలు, ప్రాంగణాల్లో ఈ తనిఖీలు జరిగినట్లు ఈడీ అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో ఐదు, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో నాలుగు, రాజస్థాన్‌లో రెండు, గుజరాత్‌లో ఒక చోట కలిపి మొత్తం 12 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. బెట్టింగ్ ద్వారా వచ్చిన డబ్బును సీఏలు, సీఎస్‌ల సహకారంతో నగదుగా మార్చడం, అక్రమ చెల్లింపులకు వినియోగించడం, పేమెంట్ గేట్‌వేల ద్వారా విదేశాలకు తరలించడం వంటి ఆరోపణలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఒడిఐ) పేరుతో "బూటకపు" లావాదేవీల ద్వారా నిధులను విదేశాలకు పంపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పేమెంట్ సంస్థల పాత్రపైనా అధికారులు దృష్టి సారించారుఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా వినియోగదారులను మోసం చేసినట్లు ఆరోపిస్తూ పై ముంబై పోలీసుల సైబర్ పోలీస్ స్టేషన్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ మనీలాండరింగ్ కేసును ఈడీ చేపట్టింది. ఈ కేసులో పరిమ్యాచ్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, చెల్లింపు మార్గాలు, నిధుల తరలింపుపై దర్యాప్తు జరుగుతోంది.ఇదే కేసులో ఈడీ గతంలోనూ పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి, ఆస్తులను జప్తు చేసినట్లు అధికారులు తెలిపారు. తాజా సోదాల్లో లభించిన పత్రాలు, ఆర్థిక లావాదేవీల వివరాలు, డిజిటల్ ఆధారాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## కష్టకాలంలో భారత్ చేయూత..

మొదటి పేజి తరువాయి

ప్రశంసలు కురిపిం చారు. భారత్, చైనా సకాలంలో సహాయక చర్యలకు మద్దతు ఇచ్చాయని నేపాల్ పార్లమెంట్‌లో తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అంతర్జాతీయ సాయం తిరస్కరించే ప్రశ్నే తలెత్తదని స్పష్టం చేశారువరదల ప్రభావాన్ని అంచనా వేసేందుకు భారత్, చైనా తమ సాంకేతిక నిపుణులను పంపాయని బాలేన్ షా చెప్పారు. విపత్తు సంభవించిన తొలిరోజు నుంచే నష్టాన్ని అంచనా వేసేందుకు వైమానిక పరిశీలనతో పాటు ఇతర మార్గాల్లో పరిస్థితిని పరిశీలించారని తెలిపారు. పరిస్థితులు అనుకూలించిన వెంటనే భారత సాంకేతిక నిపుణులు మారుమూల ప్రాంతాలకు కూడా చేరుకున్నారని పేర్కొన్నారువరదల ప్రాంతాల్లో బురద, మట్టి భారీగా పేరుకుపోవడంతో సహాయక చర్యలు అత్యంత కష్టంగా మారాయని బాలేన్ షా వివరించారు. ఎక్స్కవేటర్లు మాత్రమే కాదు.. సైన్యం, సాయుధ పోలీసు సిబ్బంది కూడా నిలబడేందుకు స్థలం లేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారునేపాల్‌లోని భోటేకోషి నది ఉప్పొంగడంతో రసువా ప్రాంతాన్ని భారీ వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ఈ విపత్తుకు వాతావరణ మార్పులే కారణమని బాలేన్ షా ఇటీవల పేర్కొన్నారు. ఇలాంటి విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రపంచ స్థాయిలో సమన్వయంతో కూడిన విపత్తు నిర్వహణ వ్యవస్థ అవసరమని పిలుపునిచ్చారునేపాల్‌లో వరదల కారణంగా మృతుల సంఖ్య బుధవారం నాటికి 1,127కి చేరింది. వేలాది మంది గల్లంతైన నేపథ్యంలో సహాయక బృందాలు వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు నేపాల్ భద్రతా బలగాలు 6,541 మందిని ప్రభావిత ప్రాంతాల నుంచి రక్షించాయి. మరో 4,858 మంది ఆచూకీ తెలియాల్సి ఉందిభారత్ భారీ స్థాయిలో మానవతా, సాంకేతిక సహాయక చర్యలు చేపట్టింది. ప్రత్యేక టన్నెల్ రెస్క్యూ బృందాలు, వైద్య బృందాలు, డీఎన్ఏ ఆధారంగా మృతులను గుర్తించే ఫోరెన్సిక్ నిపుణులను నేపాల్‌కు పంపింది. బాధితులను రక్షించేందుకు భారత్ నుంచి ఇప్పటివరకు కనీసం 163 మందిని తరలించినట్లు విదేశాంగ శాఖ తెలిపింది.అత్యవసర సహాయక సామగ్రిలో భాగంగా భారత్ నాలుగు విడతల్లో తాత్కాలిక షెల్టర్లు, దుప్పట్లు, హైజీన్ కిట్లు, సోలార్ లైట్లు, మందులు పంపింది. 70 టన్నులకు పైగా దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, టార్పాలిన్లు, ప్లాస్టిక్ షీట్లు, హైజీన్ కిట్లను విమానాల ద్వారా నేపాల్‌కు తరలించింది. బాధితుల సహాయక చర్యల కోసం భారత విదేశాంగ శాఖతో పాటు ఖాట్మండు, బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయాల్లో 24 గంటల కంట్రోల్ రూమ్‌లు, హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు.

### ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు
## బీజేపీ కీలక బాధ్యతలు

**క్షేత్రస్థాయి పర్యవేక్షణ**
**బాధ్యతలను చూడనున్న సత్యకుమార్**



ల ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలకమైన ప్రాధాన్యాన్ని అప్పగించింది. ప్రధానమంత్రి మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ఆయనను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారప్రజాసేవ, దేశాభివృద్ధి సహా 'వికసిత్ భారత్--2047' సంకల్పాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి', 'సేవా జ్యోతి యాత్ర' వంటి వినూత్న ప్రజా భాగస్వామ్య సేవలను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ దగ్గరుండి చూడనున్నారు.ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త వర్క్ షాప్ కు మంత్రి సత్యకుమార్ హాజరవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై ఆయన అక్కడ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

### అమెరికాలో ఉద్యోగం చేస్తున్న
## భారతీయులకు బిగ్ షాక్..
### గ్రీన్‌కార్డ్ కోసం 179 ఏళ్లు!

అమెరికా:అమెరికాలో ఉద్యోగం చేస్తూ శాశ్వత నివాసం పొందాలనుకునే భారతీయ నిపుణులకు ఎదురుచూపులు మరింత పెరిగాయి. గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసే కొందరు భారతీయులు 179 ఏళ్ల వరకు వేచి చూడాల్సి రావచ్చని 'నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ' (ఎన్ఎఫ్ఏపీ) తాజా అంచనా వెల్లడించింది. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో ఇతర దేశాల వారితో పోలిస్తే భారతీయులకే అత్యంత సుదీర్ఘ నిరీక్షణ ఉంటోందని తెలిపిందిడిసెంబరు 2025 నాటికి ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రేషన్ పెండింగ్ దరఖాస్తులు 12 లక్షలు దాటాయి. వీటిలో దాదాపు 10 లక్షల మంది భారతీయులే ఉన్నారు. అంటే మొత్తం పెండింగ్ దరఖాస్తుల్లో భారతీయుల వాటా 79 శాతంగా ఉందిజనవరి 2026 లేదా ఆ తర్వాత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తు లేదా ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రెంట్ పిటిషన్ దాఖలు చేసిన భారతీయులకు ఈబీ-2 కేటగిరీలో గ్రీన్‌కార్డ్ రావడానికి 179 ఏళ్లు, ఈబీ-3లో 38 ఏళ్లు, ఈబీ-1లో 5 ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఎన్ఎఫ్ఏపీ పేర్కొందిఅమెరికా చట్టాల ప్రకారం ప్రతి ఏడాది ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డులకు సుమారు 1.40 లక్షల పరిమితి ఉంది. ఇందులో ఉద్యోగితో పాటు అతడి కుటుంబ సభ్యులకూ గ్రీన్‌కార్డులు ఉంటాయి. మరోవైపు దేశాల వారీగా కూడా కోటా పరిమితులు ఉన్నాయి.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం,సెప్టెంబర్,03, 2026

www.trinetnews.com

## చిలకలూరిపేటలో వైయస్ఆర్ 17వ వర్ధంతి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

చిలకలూరిపేటలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో పలు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

?ర్యాలీ మరియు నివాళులు: ముందుగా రజిని గారి నివాసం నుండి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని అనేక ప్రాంతాలలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

?అన్నదాన కార్యక్రమం: అనంతరం నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

?ఆప్యాయ పలకరింపులు: అక్కడ ఉన్న మహిళలు, వృద్ధులు, పిల్లలతో కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పులన్నీ సవరించి, సరైన తేదీతో వార్తను సిద్ధం చేశాను. దీన్ని మీరు నేరుగా వాట్సాప్‌లో షేర్ చేసుకోవచ్చు!

## వర్షాకాలంలో విషజ్వరాల నివారణకు మునగోడులో ముమ్మర పారిశుధ్య పనులు

ల ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రజలను వేధించే విషజ్వరాలు, అంటువ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లో ముందస్తు రక్షణ చర్యలు ఊపందుకున్నాయి. పల్నాడు జిల్లా అమరావతి మండలం మునగోడు గ్రామంలో పారిశుధ్య లోపం తలెత్తకుండా గ్రామ పంచాయతీ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా బుధవారం గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణలో వీధులు, మురుగు కాల్వల వెంట పేరుకుపోయిన పిచ్చి మొక్కల నివారణకు గడ్డి మందులు పిచికారీ చేశారు. ముఖ్యంగా వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, పూడికతీత పనులను ముమ్మరం చేశారు. దోమలు పుట్టకుండా రసాయన మందులు పిచికారీ చేయడం వల్ల



వ్యాధులు ప్రబలే ముప్పును ముందుగానే నివారించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు ఇలాంటి ముందస్తు చర్యలు చేపట్టడం ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని, స్థానికులు కూడా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయతీ వర్గాలు కోరుతున్నాయి.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు:
## ఘన నివాళులు అర్పించిన వైయస్సార్సీపీ నాయకులు



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

చిలకలూరిపేట మండలం బొప్ప గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్దఎత్తున పాల్గొని మహానేత చేసిన సంక్షేమ సంస్కరణలను స్మరించుకున్నారు.

?అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల కోసం అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ఇర్లపాడులో భారీ అగ్నిప్రమాదం: దగ్ధమైన సుబాబుల్, జామాయిల్ తోటలు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో తోటల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రతకు తోడు గాలులు వీయడంతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి.ఈ ప్రమాదంలో సుమారు 14 ఎకరాల సుబాబుల్, జామాయిల్ తోటలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. తోటల పక్కన ఉన్న సుమారు 50 నీటి పైపులు సైతం కాలిపోవడంతో రైతులకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. బాధితులు ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



## పింఛన్ పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026


నరసరావుపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా 28వ వార్డు పాతూరులో నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి జాప్యం లేకుండా నేరుగా చేరాలనే ఉద్దేశంతో అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించడం గమనార్హం.

ఈ సందర్భంగా జిల్లాలో పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగుతోందని, ఇప్పటికే సుమారు 80 శాతం పంపిణీ పూర్తయిందని కలెక్టర్ వెల్లడించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు 2.26 లక్షల మంది పింఛనుదారులకు ప్రభుత్వం తరఫున రూ.116 కోట్ల మే?కి భారీ మొత్తంలో పింఛన్లు అందజేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, లబ్దిదారుల ఇళ్ల వద్దే స్వయంగా వారి యోగక్షేమాలను, ఇబ్బందికర పరిస్థితులను అడిగి తెలుసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూడా ఉత్సాహంగా పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా క్షేత్రస్థాయిలో పర్యటించడం వల్ల ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## నేడు నందమూరి హరికృష్ణ జయంతి.. జూనియర్ ఎన్టీఆర్ భావోద్వేగ నివాళి

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



నందమూరి హరికృష్ణ జయంతి వేడుకల సందర్భంగా ఆయన తనయుడు, ప్రముఖ టాలీవుడ్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన తండ్రిని స్మరించుకుంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అభిమానులను కంటతడి పెట్టిస్తున్నాయి.

**ఎన్టీఆర్ భావోద్వేగ సందేశం:**

“ఈ అస్తిత్వం మీరు.. ఈ వ్యక్తిత్వం మీరు. మొక్కవోని ధైర్యంతో కొనసాగే మా ఈ ప్రస్థానానికి నేతృత్వం మీరు. ఆజన్మాంతం తలచుకునే అశ్రుకణం మీరే” అంటూ జూనియర్ ఎన్టీఆర్ తన తండ్రి పట్ల ఉన్న అపారమైన గౌరవాన్ని, ప్రేమను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. కుటుంబ సభ్యులతో పాటు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న నందమూరి అభిమానులు సైతం ఈ ప్రత్యేక రోజున హరికృష్ణ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు, రాజకీయ రంగంలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రజలు మరియు ప్రముఖులు గుర్తుచేసుకుంటున్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి విడదల రజిని

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

పల్నాడు జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో మాజీమంత్రివిడదలరజిని గారు అంకితభావంతో మరియు మానవత్వంతో వ్యవహరించారు. ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను తన సొంత వాహనంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు సకాలంలోస్పందించడంస్థానికంగాచర్చనీయాంశమైంది.

**ప్రమాదం జరిగిన తీరు**: చిలకలూరిపేట నుండి నరసరావుపేట వెళ్లే ప్రధాన రహదారిపై, మాజీ మంత్రి శ్రీమతి విడదల రజిని గారి నివాసానికి అతి సమీపంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఒక ఆటో అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడటంతో అందులో ఉన్న పలువురుప్రయాణికులుతీవ్రగాయాలపాలయ్యారు .వెంటనే స్పందించిన రజిని గారు: ఆటో బోల్తా పడిన శబ్దం మరియు క్షతగాత్రుల ఆర్తనాదాలను గమనించిన రజిని గారు ఏమాత్రం ఆలస్యం



చేయకుండా వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి సెకను కూడా వృథా చేయకుండా వెంటనే తన నివాసం నుండి హుటాహుటిన బయటికి వచ్చి రోడ్డుపై పడిపోయి నొప్పితో విలవిలలాడుతున్న బాధితుల దగ్గరకు స్వయంగా పరుగెత్తుకుంటూ వెళ్లారు.

**చలించిపోయిన వైనం**: ప్రమాద తీవ్రతను చూసి, రక్తపు మడుగులో మరియు గాయాలతో ఉన్న సామాన్య ప్రజలను, ప్రయాణికులను చూసి ఆమె తీవ్రంగా చలించిపోయారు. క్షతగాత్రుల దయనీయ పరిస్థితిని కళ్లారా చూసి తక్షణమే సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అక్కడున్న సిబ్బందిని మరియు స్థానికులను ఆదేశించారు.సొంత వాహనంలో తరలింపు: ఎలాంటికాలయాపనచేయకుండా, క్షతగాత్రులను ఇతరుల సహాయం కోసం లేదా అంబులెన్స్ కోసం వదిలేయకుండా తన సొంత కారులోనే వారిని ఎక్కించుకున్నారు. మెరుగైన వైద్యం కోసం అత్యవసరంగా స్థానిక ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించి, వారిని సురక్షితంగా వైద్యుల వద్దకు చేర్చారు.

స్థానికుల ప్రశంసలు: ప్రమాద సమయానికి మాజీ మంత్రి గారే స్వయంగా రంగంలోకి దిగి మానవతా దృక్పథంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడాన్ని స్థానికులు, బాధితుల కుటుంబ సభ్యులు మరియు పార్టీ శ్రేణులు ఎంతో అభినందించారు. ఆపదలో ఉన్నవారికి ప్రాణాపాయం తప్పడానికి ఆమె చూపిన చొరవ నిజంగా అభినందనీయమని, రాజకీయాలకు అతీతంగా ఆమె చూపిన పెద్ద మనసును ప్రజలు మరియు ప్రయాణికులు ఎంతో కొనియాడారు.ది

## వైఎస్సార్ 17వ వర్ధంతి: వైఎస్సార్ ఘాట్ వద్ద ఘన నివాళులు అర్పించిన వైఎస్ జగన్ మరియు శ్రేణులు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఉమ్మడిగుంటూరు జిల్లా ప్రతినిధి, అంకమ్మరావు, వార్తాలోకం – సెప్టెంబర్ 2, 2026

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత జననేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు నేడు అత్యంత భక్తిశ్రద్ధలతోమరియుఘనంగాప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి స్వయంగా హాజరై మహానేతకు ఘన నివాళు



లు అర్పించారు.వైఎస్సార్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానేత సేవలను స్మరించుకున్నారు.

పేద ప్రజల సంక్షేమం, రైతు సంక్షేమం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి విప్లవాత్మక పథకాల ద్వారా ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా శ్రేణులు ప్రతిజ్ఞ చేశాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కూడా పలు ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి అభిమానులు, పార్టీ నాయకులు వర్ధంతి

## రాజధాని అమరావతి రైతులు, గిరిజనుల ఆగ్రహం: ప్రభుత్వ గొప్పలు తప్ప ప్రజల కష్టాలు పట్టించుకోవడం లేదా?

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో మరియు వివిధ జిల్లాల్లో ప్రజల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం జరడ గ్రామంలో తమ ఊరికి రోడ్డు వసతి కల్పించాలని కోరుతూ గిరిజనులు అర్ధనగ్నంగా వినూత్న నిరసన చేపట్టారు. రహదారి సౌకర్యం లేక తాము పడుతున్న ఇబ్బందికర పరిస్థితులపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని గిరిజనులు తీవ్ర ఆవేదన



వ్యక్తం చేశారు.మరోవైపు రాజధాని అమరావతి ప్రాంత రైతులు, ప్రజలు కూడా ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. ప్రభుత్వం కేవలం తాము ప్రాజెక్టులు కట్టామని, అది చేశామని, ఇది చేశామని గొప్పలు చెప్పుకోవడం, ప్రజల సొమ్మును వృథా చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. కేవలం పింఛన్ల పెంపు గురించి పెద్దఎత్తున ప్రచారం చేసుకోవడం మినహా, నిత్యం ఇబ్బందులు పడుతున్న సామాన్యుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలు మాని, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మహానేతకు వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా గోపాల్‌పేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు.

వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ తన రాజకీయ జీవితాన్ని కొనసాగించారని నాయకులు గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, పావలా వడ్డీ రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి బలమైన పునాది వేశారని అన్నారు. ప్రజల సమస్యలనుప్రత్యక్షంగా తెలుసుకునేందుకు



చేపట్టిన పాదయాత్ర ద్వారా సామాన్య ప్రజల కష్టాలను దగ్గరగా తెలుసుకున్న నాయకుడిగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.

వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అందించిన సంక్షేమ పాలన, పేద ప్రజల పట్ల చూపిన మానవత్వం, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం కృషి చేయడమే మహానేతకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి గోపాల్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మందా సత్యశీలారెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ కొంకి వెంకటేశ్, వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు శివన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేశ్, ధీరమల్లు యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు తాడిపర్తి సర్పంచ్ లోకారెడ్డి, ఏదుట్ల సర్పంచ్ పెద్దిరెడ్డి రాజు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ తాడిపర్తి ఆరో వార్డ్ మెంబర్ వంశీకృష్ణ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.“వైఎస్సార్ అమర్ రహే” అంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు.

## ఎంపీ ధర్మపురి అరవింద్ కు రాఖీ కట్టిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఇంచార్జి భోగ శ్రావణికి -- కారు గిఫ్ట్ ఇవ్వడం పై ఎంపీ ధర్మపురి అరవింద్ క్లారిటీ.


ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

బొగ శ్రవనిఅనే అమ్మాయి తన జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్ పదవిని వదులుకొని బీజేపీలో చేరింది. పద్మశాలి సామాజిక వర్గం కు చెందిన అమ్మాయి.. యంగ్‌స్టర్ కాబట్టి దాదాపు 8 నెలలు బతిమిలాడుకొని బిఆర్ఎస్ నుంచి బిజెపి లో జాయిన్ చేయించుకున్నా. కారు గిఫ్ట్ ఇవ్వటమనేది రాజకీయం కాదు. ప్రేమతో ఆశీర్వాదం అన్నట్లుగా ఇచ్చా. అది మా డాడీకి నేను కొనిచ్చిన కారు. ఆయన కాలం చేశాక.. అలా మూలన పడి ఉండటం ఇష్టం లేక.. ఫ్యూచర్ లీడర్‌కు ఆశీర్వాదంలా మా నాన్న వాడిన సెకండ్ హ్యాండ్ కారు ఇచ్చా. ఆ



అమ్మాయి ఒక డాక్టర్. పోటీ చేసిన మట్నదటి సారే జీవన్ రెడ్డితో సమానంగా ఓట్లు తెచ్చుకుంది. కాబోయే ఎమ్మెల్యే కూడా. మంచి భవిష్యత్తు ఉంది. గత నాలుగేళ్ల నుంచి దేశంలో నేనెక్కడ ఉన్నా వచ్చి రాఖీ కడుతుంది. అందుకే కారు గిఫ్ట్‌గా ఇచ్చా. దానికి కొందరు నానా యాగీ చేస్తున్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఏడ్చి చస్తున్నారు. అది సెకండ్ హ్యాండ్ కారు.. బయట అమ్మితే రూ.10 లక్షలు వస్తయ్ అంతే. దాని కంటే 20 రెట్లు చాలా మందికి ఇచ్చా. ఇంకా ఆ అమ్మాయికే తక్కువే ఇచ్చా.' అంటూ.. జగిత్యాల బీజేపీ నేత బోగా శ్రావణికి కారు గిఫ్ట్ ఇవ్వటంపై జరుగుతున్న ప్రచారంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ క్లారిటీ ఇచ్చారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహణ



త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో పండ్లు, రొట్టెల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. పార్టీ కార్యాలయాలు మరియు ప్రధాన వీధుల్లో అభిమానులు భారీ కేకులు కట్ చేసి, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఆయన అడుగులు వేయాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు మరియు ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

# నేడు నందమూరి హరికృష్ణ జయంతి.. జూనియర్ ఎన్టీఆర్ భావోద్వేగ నివాళి



త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

నందమూరి హరికృష్ణ జయంతి వేడుకల సందర్భంగా ఆయన తనయుడు, ప్రముఖ టాలీవుడ్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన తండ్రిని స్మరించుకుంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అభిమానులను కంటతడి పెట్టిస్తున్నాయి.

**ఎన్టీఆర్ భావోద్వేగ సందేశం:**

“ఈ అస్తిత్వం మీరు.. ఈ వ్యక్తిత్వం మీరు. మొక్కవోని ధైర్యంతో కొనసాగే మా ఈ ప్రస్థానానికి నేతృత్వం మీరు. ఆజన్మాంతం తలచుకునే అశ్రుకణం మీరే” అంటూ జూనియర్ ఎన్టీఆర్ తన తండ్రి పట్ల ఉన్న అపారమైన గౌరవాన్ని, ప్రేమను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. కుటుంబ సభ్యులతో పాటు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న నందమూరి అభిమానులు సైతం ఈ ప్రత్యేక రోజున హరికృష్ణ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు, రాజకీయ రంగంలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రజలు మరియు ప్రముఖులు గుర్తుచేసుకుంటున్నారు.

# జగిత్యాల పోచమ్మ వాడకు చెందిన పలువురు మరణించగా ఆ కుటుంబ సభ్యులను పరమర్శించిన -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

జగిత్యాల పట్టణ పోచమ్మ వాడ కి చెందిన గంగశీ గంగరాజం ,దిండిగాల కమలాకర్ అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట కూసరి అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి,కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, డిష్ ప్రసాద్,అనంతుల పోషాలుఉన్నారు అలాగే జగిత్యాల పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సహాయ సంచాలకులుగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్ శ్రీధర్ ఈరోజు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్

# ఉక్రెన్ లో మరణించిన హస్నాబాద్ కు చెందిన సుదర్శన్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చినా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఉక్రెయిన్ లో మరణించిన జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన సుదర్శన్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ హస్నాబాద్‌కు చెందిన వావిలాల సుదర్శన్గౌడ్ రష్యా--ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ విషాద సమయంలో సుదర్శన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ,వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన సుదర్శన్ కు ఇలా జరగడం ,గ్రామానికి కుటుంబ సభ్యులకు తీరని లోటు. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులుగా మనం ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుదర్శన్ కుటుంబాన్ని ఆదుకునేలా అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తాం. కుటుంబ సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దు అని ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దివంగత మహానేత డాక్టర్ వై యస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా, మాజీ మంత్రివర్యులు విడదల రజిని ఆధ్వర్యంలో మహానేతకు నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించబడును.



త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

కార్యక్రమాల వివరాలు:ఉదయం 09:30 గంటలకుమాజీ మంత్రివర్యులు విడదల రజిని నివాసం ఉదయం 10:00 గంటలకురిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గల వైయస్ఆర్ విగ్రహం
ఉదయం 10:15 గంటలకు 10వ వార్డు, గుర్రలచావిడి లోని వైయస్ఆర్ విగ్రహం
ఉదయం 10:30 గంటలకు మాలపల్లి లోని వైయస్ఆర్ విగ్రహం
ఉదయం 11:00 గంటలకుసుభానీ నగర్ లోని వైయస్ఆర్ విగ్రహం
ఉదయం 11:30 గంటలకు పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు వద్ద గల వైయస్ఆర్ విగ్రహం
మధ్యాహ్నం 12:00 గంటలకుసుగాలి కాలనీలోని వైయస్ఆర్ విగ్రహం
మధ్యాహ్నం 12:30 గంటలకుప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం
కావున ఈ కార్యక్రమమునకు చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు హాజరై మహానేతకు నివాళులు అర్పించవలసిందిగా తెలియజేస్తున్నాము.

# పవన్ అంటేనే నమ్ముకున్న అభిమానులకు గుండె ధైర్యం

**- పవన్ కళ్యాణ్ పుట్టినరోజు అంటే అభిమానులకు పండుగ రోజు**

**-భీమవరంలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు .. కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు, జిల్లా అధ్యక్షులు గోవిందబాబు**







త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

పవన్ అంటేనే నమ్ముకున్న అభిమానులకు గుండె ధైర్యమని, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు అంటే అభిమానులకు పండుగ రోజు అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం అల్లూరి సీతారామరాజు కళ్యాణ మండలంలో బుధవారం ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజువేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ తన ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన, పేదవాడి బతుకు బాగుండాలనే ఆలోచన ఒక్కటే పవన్ కళ్యాణ్ మదిలో మెదులుతూ ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 2 అంటే వెంటనే గుర్తొచ్చేది పవన్ కళ్యాణ్ పుట్టినరోజు అని, అభిమానులకు పండుగ రోజు అని, పవన్ కళ్యాణ్ అంటే ఆయనను నమ్ముకున్న అభిమానులకు గుండె ధైర్యమని అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ సినిమాల్లో అయిన రాజకీయాల్లో అయిన పవన్ కళ్యాణ్ ది ప్రత్యేక స్థానమని అన్నారు. అనంతరం 100 కి పైగా జనసేన సభ్యత్వ నమోదు లు చేసిన 83 మందికి జ్ఞాపికలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో వివిధ కార్పోరేషన్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా దేవస్థాన చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, జనసేన పార్టీ పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లోచిరస్థాయిగానిలిచిపోతాయి... మెట్టుపల్లిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫోటోకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు





త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణం లో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. బుధవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన మహోన్నత నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆయన అండగా నిలిచారని గుర్తు చేశారు.

వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ శ్రేణులు ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మెట్పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జీఓ 60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి



త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పీఎంహెచ్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీఓ నెం.60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ జాబ్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్(సి ఐ టి యు)జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని కలిసి వినతి పత్రం అందజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం 2025లో విడుదల చేసిన కాంట్రాక్ట్ జాబ్ సోర్సింగ్ పోస్టుల్లో 60 పోస్టులు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు పీఎంహెచ్ హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లతో ఆ పోస్టులను సర్దుబాటు చేయలేదని వారు ఎమ్మెల్యే , గిరిజన ఎం ఎల్ ఎ లశాసనసభాకమిటి చైర్మన్ గారి దృష్టికి తీసుకువచ్చారు.ఫలితంగా 2026లో జీఓ ఆర్డర్ నెం.1348 ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 30 జాబ్ సోర్సింగ్ పోస్టులు కేటాయించారని 2025తోపోలిస్తే30పోస్టులు నష్టపోయారని తెలిపారు.2026పోస్టులుకూడా ఇప్పటివరు సద్వినియట్లగం చేయలేదని వెంటనే సద్వనియట్లగం చేసేవిధంగా ఐ టి డి ఎ పి ఓ కి చెప్పాలని కోరారు.జీఓ నెం.60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాల్సి ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్యాటరింగ్ విధానంలో కేవలం రూ.10,070 మాత్రమే చెల్లిస్తున్నారని, దీంతో హాస్టల్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జీఓ నెం.1348 ప్రకారం మంజూరైన ముప్పై పోస్టులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హులైన వర్కర్లను ఎంపిక చేసి, వారికి రూ.15,600 వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిగిలిన వర్కర్ల కోసం అదనపు జాబ్ సోర్సింగ్ పోస్టులు మంజూరు చేయించి, వారందరికీ జీఓ నెం.60 ప్రకారం వేతనాలు అందేలా ప్రభుత్వానికి లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, వేతనంతో కూడిన సెలవులు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని వారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని కోరారు.

వర్కర్ల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సి ఐ టి టు జిల్లా కమిటీ అధ్యక్షులు బ్రహ్మాచారి,జిల్లాకమిటిసభ్యులు సాంబశివరావు మణుగూరు పి ఎం హెచ్ హాస్టల్ వర్కర్ స్వరూప, మణుగూరు పి ఎం హెచ్ వర్కర్ పి. భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే కార్యాలయంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





త్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కీ.శే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వారి చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజంగి నందయ్య వై ఎస్ చేపట్టిన ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంట్, ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రజల్లలో చిరస్తాయిలో ప్రజలు గుండెల్లో ఉన్నాయి.

పాదయాత్ర లో పల్లెలను పరిశీలించి రైతులతో మాట్లాడి అధికారం లోకి వచ్చాక రైతు పక్షపాతి పథకాలు ప్రవేశ పెట్టారు.

సాగు నీటి అంశాల విషయంలో వైఎస్ గారి ఆశయాలకు అనుగుణంగా స్థానిక జగిత్యాల నాయకులు పనిచేయలేక పోయారు.

జగిత్యాలలో ఇందిరమ్మ కాలనీని మంజూరు చేసింది వైస్సార్ గారే అని కొనియాడారు, దీనికి మౌలిక సదుపాయాలు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత రెడ్డి గారి ద్వారా పూర్తి చేస్తున్నాను అని మ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

జగిత్యాల లో అర్బన్ హౌసింగ్ కాలనీ లో వైఎస్ గారు 2008లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే అక్కడ కరెంట్ కనెక్షన్ తీసుకున్నది
2009 వరకు ఒకరు మాత్రమే
2014వరకు పదుల సంఖ్య లో మాత్రమే
2020వరకు 170మంది
2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలు కు 36కోట్లు మంజూరుతో ప్రజల్లో ఆశ చిగురించి
2026 లో 3500మంది విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు అని ఇందిరమ్మ కాలనీ వాసులకు రేవంత్ సర్కార్ పూర్తి భరోసా కల్పిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు.

త్వరలో దాదాపు అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాజీ చైర్మన్ గిరి నాగభూషణం పిసిసి సెక్రెటరీ బండ శంకర్, ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, పిసిసి సేవాదళ్ సెక్రెటరీ ముఖేష్ కన్నా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త. మోహన్, భార్గవ్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ద్యావన్ పల్లి. రాజేందర్,డీసీసీ ఉపాధ్యక్షులు జెల్ల. రవి, రేపల్లె. హరి కృష్ణ,డీసీసీ కార్యదర్శి పులి. నర్సయ్య, కూసరి. అనిల్, లైశెట్టి. చంద్ర మౌళి, కోలా శ్రీనివాస్,బాల ముకుందం,
రెడ్డి సంఘము జిల్లా అధ్యక్షులు కోప్పెర. వెంకట్ రెడ్డి, సురేష్, సతీష్,విజయ్ తదితరులు పాల్గొన్నారుధంగా ఐ టి డి ఎ పి ఓ కి చెప్పాలని కోరారు.

జీఓ నెం.60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాల్సి ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్యాటరింగ్ విధానంలో కేవలం రూ.10,070 మాత్రమే చెల్లిస్తున్నారని, దీంతో హాస్టల్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జీఓ నెం.1348 ప్రకారం మంజూరైన ముప్పై పోస్టులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హులైన వర్కర్లను ఎంపిక చేసి, వారికి రూ.15,600 వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిగిలిన వర్కర్ల కోసం అదనపు జాబ్ సోర్సింగ్ పోస్టులు మంజూరు చేయించి, వారందరికీ జీఓ నెం.60 ప్రకారం వేతనాలు అందేలా ప్రభుత్వానికి లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, వేతనంతో కూడిన సెలవులు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని వారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని కోరారు.

వర్కర్ల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సి ఐ టి టు జిల్లా కమిటీ అధ్యక్షులు బ్రహ్మాచారి,జిల్లాకమిటిసభ్యులు సాంబశివరావు మణుగూరు పి ఎం హెచ్ హాస్టల్ వర్కర్ స్వరూప, మణుగూరు పి ఎం హెచ్ వర్కర్ పి. భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం,సెప్టెంబర్,03, 2026
www.trinetnews.com

# యువకుడికి తీవ్ర గాయాలు, గుంటూరుకు తరలింపు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన టాటా ఏసీ వాహనం స్కూటర్‌ను బలంగా ఢీకొనడంతో నాదెండ్ల గ్రామానికి చెందిన కిరణ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది ఈఎంటీ దేవదానం, పైలట్ రవితేజ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం కిరణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు

# పేటలో 'హరితవనం'ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేత మండలనేని చరణ్ తేజ



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

చిలకలూరిపేట పట్టణంలోని ఆర్వీఎస్ సీవీఎస్ హైస్కూల్‌లో నిర్వహించిన 'హరితవనం' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హరిత కార్య నిర్వహణ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నివాసానికి విచ్చేసిన నాగబాబును నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కొణిదెల నాగబాబుతో మండలనేని చరణ్ తేజ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో జనసేన శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని నాగబాబు సూచించగా, నియోజకవర్గంలో పచ్చదనం పెంపునకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చరణ్ తేజ తెలిపారు.

# వేల్పూర్ మండల్ కు కొత్త ఎంపీడీవో బాధ్యతలు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



వేల్పూర్ మండలం ఎంపీడీవో గా రఘురాం 1/09/2026 బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంపీడీవో గా పనిచేసిన బాలకిషన్ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో రఘురాం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మండలంలోని పలువురు నాయకులు గ్రామస్తులు రఘురాం కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను తొందరగా పూర్తిచేసే దిశలో పరిష్కారం చూపుతానన్నాడు.

# ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కరించాలని డిఎంహెచ్ఓ కు వినతిపత్రం అందజేత.



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కరించాలని కోరుతూ బుధవారం డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణకు సూర్యాపేట కార్యాలయంలో తుంగతుర్తి మండల ఆశా కార్యకర్తలు వినతి పత్రం అందించి, అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు మేకల జయమ్మ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తాము కష్టాలు చవితిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, కోటి రూపాయల ఇన్సూరెన్స్ ను ప్రభుత్వం నుంచి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**-తుంగతుర్తి తహశీల్దార్‌కు ఎస్సీ, ఎస్టి, బిసి జేపీసీ మరియు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత**

**-విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేలా జీవో తేవాలని డిమాండ్**

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



రాష్ట్రంలో నిలిచిపోయిన రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మరియు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ బుధవారం తుంగతుర్తి తహశీల్దార్ దయానందం కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, బకాయిలు చెల్లించకపోవడంతో దాదాపు 30 వేల మందితో పాటు, ఉన్నత విద్యనభ్యసిస్తున్న 90 శాతం మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇది రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు సంబంధించిన సమస్య అని పేర్కొన్నారు. ఫీజుల పేరుతో కాలేజీలు సర్టిఫికెట్లు ఆపకుండా విద్యార్థులకు అందజేసేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ మహారాజ్, శ్రీను మహారాజ్, సతీష్ యాదవ్, సుంకరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్: సీఎంఆర్ఎఫ్ రూ.3.32 లక్షల చెక్కుల పంపిణీ



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ రూ .3.32 లక్షల చెక్కులను కాంగ్రెస్ నాయకులు విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారూ. లబ్ధిదారులు మాకు చేసినటువంటి ఇంతటి సహాయాన్ని మా జీవితంలో ఎప్పుడూ మరువలేమని ఆర్థికంగా ఆదుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వంనికి మా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్, గంగాధర్, నర్సారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఎస్ .ఆర్ .ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో-ఆధునిక జీవ సాంకేతిక శాస్త్రంలో నూతన ధోరణలు పై జాతీయ సదస్సు ఘనంగా నిర్వహణ









ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న బయోటెక్నాలజీ మరియు జీనోమ్ ఎడిటింగ్ సాంకేతికతలపై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక బయోటెక్నాలజీలో నూతన ధోరణులు జీనోమ్ ఎడిటింగ్ సాంకేతికతకు ప్రత్యేక సూచన" అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు.

ప్రస్తుత ప్రపంచంలో జీవశాస్త్ర పరిశోధనలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, జీవుల జన్యు నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం, అవసరమైన మార్పులను శాస్త్రీయంగా చేయడం, వ్యవసాయం మరియు వైద్య రంగాల్లో నూతన పరిష్కారాలను అభివృద్ధి చేయడం వంటి అంశాల్లో జీనోమ్ ఎడిటింగ్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని సదస్సులో వివరించారు. ముఖ్యంగా క్రిస్పర్ వంటి ఆధునిక జీన్-ఎడిటింగ్ విధానాలు భవిష్యత్ జీవశాస్త్ర పరిశోధనలకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ ప్యాట్రన్‌గా వ్యవహరించిన ఈ సదస్సుకు తేజ్‌పూర్ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ సైన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మాలిక్యులర్ బయాలజీ & బయోటెక్నాలజీ, అస్సాంకు చెందిన ప్రొఫెసర్ సూర్యప్రకాశ్ జి. పొన్నం ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆయన ఆధునిక బయోటెక్నాలజీ అభివృద్ధి, జీనోమ్ ఎడిటింగ్ సాంకేతికతల ప్రాధాన్యత, వాటి అనువర్తనాలు మరియు భవిష్యత్ అవకాశాలపై విపులంగా ప్రసంగించారు.

జీనోమ్ ఎడిటింగ్ ద్వారా వ్యాధి నిరోధక పంటల అభివృద్ధి, అధిక దిగుబడి కలిగిన రకాలు, పోషక విలువ పెంపు, మొక్కలలో ఒత్తిడి తట్టుకునే సామర్థ్యం, వైద్య పరిశోధనలు, జన్యు సంబంధిత వ్యాధుల అధ్యయనం వంటి అనేక రంగాల్లో ప్రయోజనాలను సాధించవచ్చని ముఖ్య వక్త వివరించారు. అదే సమయంలో ఈ సాంకేతికతను బాధ్యతాయుతంగా, నైతిక విలువలను పాటిస్తూ వినియోగించాల్సిన అవసరాన్ని కూడా వివరించారు.

ఈ కార్యక్రమానికి టీజీసీజీట రాష్ట్ర అధ్యక్షులు డా. కడారు సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ఉన్నత విద్యా సంస్థల్లో ఇలాంటి జాతీయ స్థాయి సదస్సుల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి మరియు నూతన ఆవిష్కరణల పట్ల అవగాహన పెంపొందుతుందని అన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా పరిశోధన మరియు సమాజ అభివృద్ధికి అనుసంధానం చేసుకోవాలని సూచించారు.వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు కళాశాల పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ సదస్సు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ, జీవ వైవిధ్య పరిరక్షణ, స్థిరమైన వ్యవసాయం, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ వంటి సమకాలీన సవాళ్లకు ఆధునిక బయోటెక్నాలజీ ద్వారా శాస్త్రీయ పరిష్కారాలను అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తాజా పరిశోధనలను తెలుసుకొని భవిష్యత్ పరిశోధనలకు సిద్ధం కావాలని సూచించారు.

సదస్సులో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జీన్ ఎడిటింగ్, మాలిక్యులర్ బయాలజీ, బయోటెక్నాలజీ, జన్యు ఇంజినీరింగ్ మరియు ఆధునిక జీవశాస్త్ర పరిశోధనలపై విలువైన విషయాలను తెలుసుకున్నారు. నిపుణులతో ప్రత్యక్షంగా చర్చించే అవకాశం విద్యార్థులకు లభించడం ఈ సదస్సు ప్రత్యేకతగా నిలిచింది.కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డా. పడాల తిరుపతి, డా. రౌతు రాధాకృష్ణ, డా. ఎం.డి. తాహెర్ హుస్సేన్, శ్రీమతి కె. కళాజ్యోతి, డా. అందె బంగా తిరుపతి, ఎం.డి. తాజుద్దీన్, శ్రీమతి ఎ. స్వరూపారాణి తదితరులు సమన్వయంతో పనిచేశారు.

"జీనోమ్‌ను అర్థం చేసుకోవడం నుంచి భవిష్యత్తును మార్చే ఆవిష్కరణల వరకు ఆధునిక బయోటెక్నాలజీ కొత్త శాస్త్రీయ యుగానికి నాంది" అనే సందేశాన్ని ఈ జాతీయ సదస్సు చాటిచెప్పింది.

# రాజశేఖర్రెడ్డిమైనారిటీలకు 4.రిజర్వేషన్ ప్రదాత. బాజీ బాబా

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026







విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55 డివిజన్ నైజాం గెట్ సెంటర్లోఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లోరాష్ట్రవైఎస్ఆర్సీపీ కార్యదర్శి మైనారిటీ బాజీ బాబా పాల్గొన్నారురాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళు లర్పించి పేదలకు పళ్ళు పంపిణీ చేసినారు

బాజీ బాబా మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తిగా వారి తనయుడు జగన్మోహన్ రెడ్డి పాలన సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు భావించే వారని తెలియజేశారు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రావుపశ్చిమనియోజకవర్గానికి వందలాది కోట్ల రూపాయలు అభివృద్ధికి ఖర్చుపెట్టిన ఘనత దక్కిందన్నారు

రాజశేఖర్ రెడ్డి పేదలకు ఆరోగ్యశ్రీ 108 104 గుండె ఆపరేషన్లు ఉచితంగా చేసేవారు పేదలకు కిలో రెండు రూపాయలు బియ్యం ఇచ్చేవారు చదువుకోవటానికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చారు పేదలకు రాజీవ్ గృహ కల్పన జి ప్లస్ త్రీ ఇల్లు సమకూర్చారు విదేశీ విద్య అమలుపరిచారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలుపరిచారు పేద ప్రజలకు 200రూపాయల పెన్షన్ అమలుపరిచారు ఉమ్మడి రాష్ట్రంలో 42 జల యజ్ఞంప్రాజెక్టులనుశంకుస్థాపన చేశారు ముఖ్యంగా మైనారిటీలకు ఫోర్ పర్సన్ రిజర్వేషన్ అమలుపరిచి చిరస్థాయిగామైనారిటీలగుండెల్లోస్థానంసంపాదించుకున్నారు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చినారు మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇచ్చారు

ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రపాటి తేజ్ కుమార్ బీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గొలగాని శ్రీనివాసరావు రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మహిళా సెక్రటరీ నాగ పావని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగుల వెంకటరమణ రాష్ట్ర ఎస్సీ సెక్రెటరీ కుంభ నాగేశ్వరరావు పశ్చిమ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు బత్తుల పాండు పశ్చిమ యువజన అధ్యక్షుడు రాజా జిల్లా యాక్టివ్.కార్యదర్శిమజ్జిశ్రీనివాసరావు క్లస్టర్ ఇంచార్జ్.వాసా బాబు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ముక్క రమణ క్షత్రియ సేవా సంఘం అధ్యక్షుడు రాజు రమేష్ కాపు నాయకుడు కర్రీ గౌరీ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు ఈ న్యూస్ జిల్లా సెక్రెటరీ అహ్మద్ జిల్లా మైనార్టీ సెక్రటరీ అబ్దుల్ గని నజీరుద్దీన్ 54వ డివిజన్ బిఎల్ఎ అలీ 55వ డివిజన్ ఎస్సీ అధ్యక్షుడు పల్లె బాబు మైనారిటీ నాయకులు ఖాదర్బాషా అబ్దుల్ సత్తార్ మనికి బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు

# భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు









ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ ఓర్పుగా విని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.

ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, సమస్యలపై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు.

కుటుంబ సమస్యల పరిష్కారానికి కౌన్సిలింగ్గ్రీవెన్స్ డేకు వచ్చిన కొన్ని కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహన కల్పించడం ద్వారా కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడం పట్ల బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్షగత గ్రీవెన్స్ డేల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, వాటిని వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు.

# పవన్ జన్మదినం పురస్కరించుకుని మొక్కలు నాటిన జనసేన నేత మణికంఠ

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉండి జిల్లా పరిషత్ హైస్కూల్లో జనసేన నాయకుడు శేషపు మణికంఠ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, జనసైనికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన పెంచాలని అన్నారు. నాటిన మొక్కలను సొంత మొక్కల్లా భావించి సంరక్షించాలని సూచించారు. జనసేన నాయకుడు మణికంఠ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పెదపాటి ప్రసాద్, దేవకోటి కుమార్, మాసబత్తుల సతీష్, బూరాడ రవికిరణ్, ఎడ్ల కిరణ్, కొల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# యువత సమస్యల పరిష్కారానికి డి వై ఫ్ ఐ నిరంతర పోరాటం జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ

ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

మణుగూరు పట్టణ కేంద్రంలో డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డి వై ఫ్ ఐ) మణుగూరు మండల మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభకు (డి వై ఫ్ ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా కాళంగి హరికృష్ణ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదగాలని అన్నారు. యువత తమ వ్యక్తిగత భవిష్యత్తుతో పాటు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా అవగాహన పెంచుకుని, ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు.

విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, యువత సంక్షేమం వంటి అంశాలపై ప్రభుత్వాలు మరింత దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం పెరుగుతున్న పరిస్థితుల్లో యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

యువతను మాదకద్రవ్యాలు, మూఢనమ్మకాలు, కులమత విద్వేషాలు వంటి వాటికి దూరంగా ఉంచుతూ శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో ఐక్యత, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు (డి వై ఫ్ ఐ) నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.




అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే ధైర్యం, ప్రజా సమస్యలపై పోరాడే చైతన్యం, సమాజం పట్ల బాధ్యత కలిగిన యువతను నిర్మించడమే DYFI లక్ష్యమని అన్నారు.నూతనమండలకమిటీఎన్నికమహాసభలోD YFI మణుగూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా G. దేవా, మండల కార్యదర్శిగా ఙ. శ్రీకాంత్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు అభినందనలు తెలిపిన కాళంగి హరికృష్ణ, మణుగూరు మండలంలోని యువత సమస్యలపై మరింత చురుకుగా పనిచేసి, యువతను సంఘటితం చేసి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సూచించారు.



“యువత కోసం సమాజం కోసం ప్రజల హక్కుల కోసం DYFI పోరాటం నిరంతరం కొనసాగుతుంది” అని ఆయన స్పష్టం చేశారు.

మహాసభలోDYFI నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు

# ఎవరు దీనికి భాద్యులు.

ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

పెద్ద వంగర మండలం చిన్న వంగర ఎక్స్ రోడ్డు వద్ద నేషనల్ హైవే 930పి ప్రక్కన మిషన్ భగీరత పైపు లైన్ పగిలి గత పదిహేను రోజుల నుండి నీరు వృధాగా బయటకు పోతుంది. ఈ రోడ్డు మీద ప్రతి రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు పోతున్నారు. కనీసం దానిని పట్టించుకోలేదు.నీరు వల్ల సర్వీస్ రోడ్డు బాగా దెబ్బతింది . ఈ రోడ్డు మీద ప్రతి రోజు వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ఏదైనా చిన్న పొరపాటు జరిగితే ప్రాణ నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# ఉండిలో ఘనంగా వైఎస్ఆర్ 17వ వర్ధంతి..





ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఉండి మండలం ఉండి గ్రామం పెద్దపేటలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ మంతెన యోగేంద్రబాబు హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు వైఎస్ఆర్ అని, సీఎం అయిన వెంటనే తొలి సంతకం ఉచిత విద్యుత్ పై చేశారని, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆయన ఆశయాలను జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని, గత వైసీపీ హయాంలో జలయజ్ఞంలో భాగంగా పోలవరం తదితర ప్రాజెక్టులకు నాంది పలికారని, రానున్న రోజుల్లో వైసీపీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల వేళ సైబర్ నేరాలపై అవగాహన పోస్టరు ఆవిష్కరణ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

రాబోయే వినాయక ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలాంటి అంతర్జాల మోసాలకు గురికాకుండా ఉండేందుకు రూపొందించిన అవగాహన పోస్టరును జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆవిష్కరించారు.

వినాయక ఉత్సవాల సమయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరే అవకాశం ఉన్నందున, అదే సమయంలో మోసగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఒకసారి వాడే గూఢ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలు, రహస్య సంకేతాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పవద్దని, తెలియని లింకులు, అనుమానాస్పద అనువర్తనాలు, నకిలీ వెబ్సైట్లను వాడవద్దని తెలిపారు.




అంతర్జాల నేరాల నివారణలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీసు ఠాణా పరిధిలో, వినాయక మండపాల వద్ద, కళాశాలలు మరియు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు, యువతకు జాగ్రత్తలు, మోసాల నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వినాయక ఉత్సవాల సందర్భంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే విరాళాల అభ్యర్థనలు, నకిలీ చిత్ర సంకేతాలు, నకిలీ ఖాతాలు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆఫర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అంతర్జాల మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సహాయ కేంద్రానికి ఫోన్ చేయాలని, జాతీయ అంతర్జాల నేరాల నివేదిక పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.

అప్రమత్తతే అంతర్జాల నేరాల నుంచి రక్షణ – ఆలోచించి నొక్కండి, సురక్షితంగా ఉండండి అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలతో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, అంతర్జాల నేరాల ఎస్ఐ ముత్యం, ఎస్ఐ శ్రావణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలి భైంసాలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన



ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

బీజేపీ రాష్ట్ర కార్యాలయంతో పాటు సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి నల్లరంగు పూసిన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం భైంసా పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాదు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి తాడివర్ సాయినాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎస్సీ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం, సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటంపై నల్లరంగు పూయడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిని గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక సంస్కర్తలు, మహనీయుల చిత్రపటాలను అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నాయకులు స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఎస్సీ మోర్చా జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు తీర్పు పట్ల హర్షం సామాన్యులకు న్యాయం జరిగింది - మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి

ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

నిన్న హైకోర్టు బెంచ్ ఇచ్చిన తీర్పు పట్ల సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల క్రితం సింగిల్ బెంచ్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయాలని తీర్పు ఇచ్చింది.

ఈ తీర్పునకు వ్యతిరేకంగా ప్రభుత్వం తరపున గట్టిగా వాదించి అప్పీలు దాఖలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ న్యాయవాదులను ఆదేశించారు. దీంతో హైకోర్టు బెంచ్ ఇంతకుముందు ఇచ్చిన స్టేను రద్దు చేస్తూ, యథావిధిగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని తీర్పు ఇచ్చింది.

ఈ తీర్పు వల్ల ప్రభుత్వానికి మరింత మనోధైర్యం పెరిగింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిశీలించి, కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్టే ఇచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ఎన్నో పన్నాగాలు పన్నినా అవన్నీ విఫలమయ్యాయి.

భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇటువంటి పథకాలు అమలు చేయడం ప్రభుత్వ కర్తవ్యమని, ఆర్టికల్స్ ప్రకారం పేదల సంక్షేమం కోసం ఇటువంటి పథకాలు అమలు చేయడం తప్పు కాదని రాజ్యాంగంలో పొందుపరిచారు.

ఇటువంటి పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. పేద ప్రజలకు న్యాయం చేయాలన్న గట్టి పట్టుదలతో ముఖ్యమంత్రి ఉన్నారు. ఈ పట్టుదల నిజరూపం



దాల్చినందుకు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గానికి ధన్యవాదాలు.

ఇట్లు

జి. విఠల్ రెడ్డిమాజీ శాసనసభ్యులు, ముధోల్

# కోటగిరిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి బాన్సువాడ నియోజకవర్గంలోని

ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్రాల మాజీ సి ఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కోటగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి చిత్ర పాఠానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మా నాయకులు వై యస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికైచేసినసేవలుఎన్నోఉన్నాయని,విద్యాలయాలఅభివృద్ధికై ఎంతగానో కృషి చేశారని, 108 అంబులెన్స్ పెట్టి గ్రామాలలో ఉండే ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఉపయోగం ఉందని, రైతులకు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతుల రుణాల మాఫీ పై తొలి సంతకం పెట్టి రైతులకు రుణాలు మాఫీ చేశారాని, వ్యవసాయ మోటార్లకు ఉచితంగా విద్యుత్ అందించారని, అలాంటి ఎన్నో పథకాలతో ప్రజలకు మేలు చేసిన మహా నాయకునిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,ప్రతీ ఇంటికి 200యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళలకు ఫ్రీ బస్సు, 500లకు గ్యాస్




సిలిండర్,మహిళా సంఘాలకు బస్సులు, రైతులకు రుణ మాఫీ,వరి ధాన్యానికి క్వింటకు 500బోనస్ వంటి ఎన్నో మన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్ దేశాయ్, కొట్టం మనోహర్,వాహిద్,మాజీ ఎంపీటీసీ సలీమ్, అజార్,హైమద్,కప్ప గణేష్, అజార్ హుసేన్,జంగం సాయిలు, ఆటో సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి ఘనంగా నిర్వహణచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన భోంస్లే నారాయణ్ రావు పటేల్

ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు భోంస్లే నారాయణ్ రావు పటేల్ హాజరై వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖరరెడ్డి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104 సేవలు, జలయజ్ఞం వంటి పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.వైఎస్ హయాంలోనే వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతులకు అండగా నిలిచారని, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే బాటలో పేదల సంక్షేమం కోసం పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్ర, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యామ్ రావు పటేల్, నాయకులు పురంశెట్టి రవి కుమార్, సాయినాథ్. మక్సూద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఈరోజు లోకేశ్వరం మండల కేంద్రం లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి వర్ధంతి



ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ గారి ఆదేశానుసారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి , ప్యాక్స్ ఛైర్మన్ రత్న కర్ రావు,,ముధోల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు మహ్మద్ షఫీ, మండల అధ్యక్షుడు ముత్తా గౌడ్,యూత్ మండల అధ్యక్షుడు అర్ష ప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పి సుధాకర్,



ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి సాయి ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరేష్, రాజేందర్, స్వామి, రాజు,భోజారెడ్డి,నవీన్.నాగేష్ గౌడ్, సతీష్ రెడ్డి .విజయ్ రావు, పనీల్ రావు, చంద్. తధితరులు పల్గొనడం జరిగింది.



# ఉద్యోగుల పెండింగ్ డీఏలు విడుదల చేయాలి: సుకుమార్‌బాబు

ట్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

పుంగనూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం జాతీయ బీసీ సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు, పుంగనూరు విశ్రాంత ఉద్యోగుల అసోసియేట్ ప్రెసిడెంట్, విశ్రాంత డీఎస్పీ సుకుమార్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ఆరు పథకాల అమలుతోపాటు జలవనరుల పనులను చకచకా చేపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయడంతోపాటు ఈ నెలలోనే పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరు డీఏల్లో కనీసం మూడు డీఏలనైనా విడుదల చేసి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలకు ఊరట కల్పించాలని ఆయన కోరారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం,సెప్టెంబర్,03, 2026

www.trinetnews.com

## అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు
## 6 గ్యారంటీల అమలులో విఫలం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్





ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బాన్సువాడ పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని అన్నారు. రైతులకు ఎకరాకు రూ. 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. వృద్ధులకు పింఛన్‌ను రూ. 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, భవిష్యత్‌లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మోరిల్ శ్రీనివాస్, అంజిరెడ్డి, జుబేర్, ధర్మ తేజ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు టౌన్ అధ్యక్షుడు తంగిరాల రామి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుముఖ్య అతిథిగా ఎక్సక్యూటివ్ మెంబర్ లాకా వెంకటరమణ పాల్గొన్నారు







ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఇస్మాయిల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా టౌన్ అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనే నినాదం ముగిసిన ఆయన అనంతరం మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి తంగిరాల రామిరెడ్డి వివరించారు ఫీజు రియంబర్మెంట్ 108 వాహనాలు రైతు రుణమాఫీ ప్రాజెక్ట్ నిర్మాణాలు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు శ్రీకారం చుట్టిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కీ తగ్గుతుందని ఆయన అన్నారు అనంతరం ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిల్లా కార్యదర్శి లాకా వెంకటరమణ మాట్లాడుతూ విజయపురి సౌత్ ప్రాజెక్ట్ ఆస్పటల్ నూతన భవంతు నిర్మించింది పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అని ఆమె అన్నారు అనంతరం రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు కార్యక్రమంలో ఆరవపల్లి సుమన్ మైలపల్లి పూరి జగన్నాధ రావు అరవపల్లి సునీల్ మొహమ్మద్ ఇస్మాయిల్. లక్ష్మణ్. గుర్రం సాగర్బాబు బేర్నిడ్ రమేష్.. సన్నీ.. రామదాసు. జుబేర్. మస్తాన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## ప్రయాణికుల ఇక్కట్లు తీర్చిన సర్పంచ్ ప్రసన్న వినోద్





ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

లోకేశ్వరం మండలంలోని అర్లీ గో డిసెర గ్రామ సమీపంలో రోడ్డు బురద మయంగా మారింది . ప్రయాణికులకు ఇబ్బందులు కలు గుతున్నాయని గమనించి ప్రమాదాలు కాకుండా ప్రయాణికుల రక్షణ కోసం జెసిబి సహాయంతో పైపు వేసి మొరంతో రోడ్డు మరమ్మత్తులు చేశారు . పైపులైన్ చేయడంతో గ్రామస్తులు మరియు ఆయా గ్రామ ప్రజలు సర్పంచ్ కు అభినందనలు తెలిపారు .

## తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్ ..యూవ నేత -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



తండ్రి చంద్రబాబు నాయుడు ఆదర్శాలను పునికిపుచ్చుకున్న నిలువెత్తు రూపం నారా లోకేష్ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. బుధవారం పల్నాడు జిల్లాలో లోకేష్ పర్యటనను ఉద్దేశించి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 2016 ముఖ్యమంత్రి చంద్రబాబు నరసరావుపేట మండలం, కాకానీ వద్ద జేఎన్టీయూ మంజూరు చేసి, దాదాపు రూ. 100 కోట్ల నిధులు కేటాయించారని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంతో చదువు విలువ తెలియని అజ్ఞానిగా ఉన్న జగన్ రెడ్డి కళాశాలలోని మౌలిక వసతులను గాలికొదిలేశారని మండిపడ్డారు. ఆనాడు చంద్రబాబు వేసిన బీజం దినదిన ప్రవర్ధమానంగా ఎదిగి వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వ రాకతో జేఎన్టీయూలో నెలకొన్న విద్యార్థుల సమస్యపై దృష్టిసారించింది. రూ. 70 కోట్ల నిధులతో 360 గదుల వసతి గృహాన్ని నిర్మించి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. విద్యార్థుల కళ్లముందు కదలాడే ఆనంద క్షణాల్లో వచ్చే కేరింతలు .., పవిత్ర వేదమంత్రాల నడుమ వసతి గృహాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించడం, ఆ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి లోకేష్ చేస్తున్న వేగవంతమైన కృషి నభూతో నభవిష్యతి అని ఈ సందర్భంగా జూలకంటి కొనియాడారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ
## మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణ్‌రావు పటేల్





ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

కుబీర్ మండలం పార్డి-బి గ్రామానికి చెందిన వారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలను ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణ్‌రావు పటేల్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోవడం తీవ్ర విషాదకరమని, ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామంలో బాధిత కుటుంబాల పరిస్థితిని నాయకులు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్డి-బి గ్రామ సర్పంచ్ పర్వీన్, కాంగ్రెస్ పార్టీ కుబీర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు షేక్ బషీర్, కాంగ్రెస్ నాయకులు మక్సూద్ ఖాన్, శంకర్ చంద్ర, రవి, ఓం ప్రకాష్, మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజులు కావస్తున్నా హామీల అమలు శూన్యం

**-కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీలు' పచ్చి మోసం.**
**-దేవుడి సాక్షిగా ఒట్టేసి ప్రజలను వంచించిన కాంగ్రెస్.**
**-వచ్చే నెల అన్నారు.. 100 రోజులన్నారు.. 1000 రోజులు కావస్తున్నా అమలు శూన్యం**
**- ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలి**
**- రైతులు, మహిళలు, యువతను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి సర్కార్**
**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026





కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు', 420 హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను తీవ్రంగా వంచించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం దేవరకొండ బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున ర్యాలీ చేసి మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్,వడ్త్యా రమేష్ నాయక్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, ముత్యాల సర్వయ్య తదితరులు పాల్గొని కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను తమదైన శైలిలో ఎండగట్టారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా దేవరకొండ పట్టణ కేంద్రంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్....మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, సంక్షేమ పథకాల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ అభ్యర్థులు దేవాలయాల్లో దేవుళ్ల సాక్షిగా ఒట్లు వేసి 'గ్యారెంటీ కార్డులు' పంపిణీ చేశారని ఆయన గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చిన మొదటి రోజే సంతకం చేసి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేస్తామని ప్రజలను నమ్మించారని తెలిపారు. అయితే 100 రోజుల గడువు దాటి దాదాపు 1000 రోజులు కావస్తున్నా హామీల అమలు మాత్రం శూన్యంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీల కారణంగా వివిధ వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలను రమావత్ రవీంద్ర కుమార్ వివరించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో మహిళకు రూ. 82,500 బకాయి ఉందన్నారు. పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, దేవరకొండ నియోజకవర్గంలో చెక్కులు పొందిన సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం బకాయి ఉందన్నారు. అర్హులైన విద్యార్థినులకు ఉచిత స్కూటర్ల పంపిణీ హామీని గాలికొదిలేశారని విమర్శించారు. ఎకరానికి రూ. 15,000 రైతు భరోసా ఇస్తామని చెప్పి, పాత పథకం కింద ఇచ్చే మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వలేదని ఆరోపించారు. నాలుగు ఎకరాల రైతుకు రైతు భరోసా రూపంలోనే దాదాపు రూ. 1,02,000 బకాయి ఉందన్నారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు ఇస్తున్న రూ. 2,000 పింఛన్‌ను రూ. 4,000కు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, పెంచాల్సిన రూ. 2,000 చొప్పున ఒక్కో లబ్ధిదారునికి రూ. 66,000 బకాయి పడిందన్నారు. రూ. 6,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఒక్కో దివ్యాంగుడికి రూ. 66,000 బకాయి ఉందన్నారు. రూ. 2 లక్షల పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని ఆరోపించారు. వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ. 500 బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇస్తామని చెప్పి, ఇప్పుడు నిబంధనల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎకరానికి రూ. 12,500 చొప్పున గత ఆరు పంటలకు కలిపి రైతుకు రూ. 75,000 వరకు బోనస్ బకాయి ఉందన్నారు. ఏడాదికి రూ. 12,000 ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండేళ్లకు రూ. 24,000 చొప్పున బకాయి ఉందన్నారు. ఏడాదికి రూ. 12,000 చొప్పున రెండేళ్లకు రూ. 24,000 ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డుల హామీ అమలు కాలేదని, గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ. 12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో నిరుద్యోగికి రూ. 1,32,000 బకాయి పడిందన్నారు.

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువత, రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన- ప్రజల సంక్షేమంలో ముందడుగు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



పాములపాడు మండలంలోని, మిట్టకండాల గ్రామంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి & మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు.

ఈ మాజీ సర్పంచ్ & టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరును, ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 205వ బూత్ ఇన్‌చార్జి లింగాల శివరాముడు, తెలుగుదేశం నాయకులు నియాజ్, వి.మధు, లింగాల దేవరాజ్, సుబ్బారాయుడు, డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో(FLN AXL AI LAB) ప్రారంభించిన సర్పంచ్

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026






వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో FLN AXL LAB ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించారు. విద్యార్థులకు భాష ప్రాథమిక నైపుణ్యాలను కృత్రిమ మేధ AI సాయం తో ఏర్పాటు చేసిన ఆధునిక అభ్యాస కేంద్రం చదవడం రాయడం గణిత భావాలను బలపరుస్తాయని సర్పంచ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినFLN AXL LAB కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలకు 4 కంప్యూటర్లు అందజేశారు. సర్పంచ్ నల్ల రాజు ఆధ్వర్యంలో ఏ ఐ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## సాయిబాబాను దర్శించుకున్న గోడకొండ్ల సర్పంచ్ కేశగోని వెంకటయ్య.



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాషాగోని వెంకటయ్య బుధవారం చింతపల్లి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిరిడి సాయిబాబా ఆశీస్సులు, కరుణ ఎల్లప్పుడూ ఆయనను నమ్ముకున్న ప్రతి ఒక్కరిపై ఉంటాయన్నారు. శ్రద్ధ, సబూరి, నమ్మకం, ఓర్పు కలిగి ఉండడం బాబాకు అత్యంత ఇష్టమన్నారు. కుల, మత, వర్గ బేధాలు లేకుండా అందరినీ సమానంగా ప్రేమించడమే సేవాభావమని,ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, జీవులపై దయ చూపడం బాబ బోధించాడనిఅన్నారు. సాయి ప్రవచనాలను పాటిస్తే జన్మ ధన్యమవుతుందని ఆయన అన్నారు.

# రక్తదానంతో పవన్ జన్మదిన వేడుకలు..
# కుమారపురంలో మెగా రక్తదాన శిబిరం..

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కుమారపురం గ్రామంలో జనసేన నాయకులు, జనసైనికులు సేవా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అభయ బ్లడ్ సెంటర్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యువత, జనసైనికులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్న తీరు తమకు స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో కూటమి నాయకులు నాళం నరేష్, తాటికాయల ప్రసాద్, బావిశెట్టి రామకృష్ణ, నాగిశెట్టి గంగారావు, నక్క సత్తిరాజు, సాధనాల రాజా, తాటికాయల మణికంఠ, యాతం వేణు, వేమగిరి ధర్మరాజు, గరగ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'జోహార్ వైఎస్సార్' నినాదాలతో మార్మోగిన చేబ్రోలు





ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని బుధవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి గొల్లప్రోలు జడ్పీటీసీ ఉలవకాయల నాగలోవరాజు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'జోహార్ వైఎస్సార్' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పుప్పాల బాబులు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చక్రి, ఎంపీ

# ప్రజల్ని మోసం చేసిన కూటమి ప్రభుత్వం
# ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? వైసీపీ సీనియర్ నేత రౌతు జోగేశ్వరరావు ప్రశ్నలు




ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని వైసీపీ సీనియర్ నాయకులు రౌతు జోగేశ్వరరావు ఆరోపించారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలుకు నోచుకోలేదని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1,500 చొప్పున ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ హామీని కూడా విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలు, మహిళలు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని జోగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో వైసీపీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబటి అబ్రహం, గోలి సింహాచలం, పురం సత్యవతి, అర్జున వెంకటేశ్వరరావు, ధనుంజయ్, పత్తి రాజేష్, బాతు బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రతానికి పాదగయ ముస్తాబు...మహిళా భక్తులకు ఉచిత వ్రత సామగ్రి...

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

పిఠాపురం పట్టణంలోని పదో శక్తి పీఠం పాదగయ క్షేత్రం శ్రీ కుక్కుటేశ్వరస్వామి వారి దేవస్థానం, పాదగయ క్షేత్రంలో సెప్టెంబర్ 4వ తేదీ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఫైవ్‌మెన్ కమిటీ, పాదగయ క్షేత్రం ఈవో పర్యవేక్షణలో సామూహిక వరలక్ష్మి వ్రతాలకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉదయం 5 గంటల నుంచి ఐదు స్లాట్లలలో వ్రతాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

**భారీ రద్దీకి ఏర్పాట్లు**

సామూహిక వరలక్ష్మి వ్రతాలకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం ఉదయం 5.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, అన్నప్రసాదం పంపిణీని తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు తెలిపారు. తిరిగి సాయంత్రం 4.30 గంటల నుంచి నిత్యం మాదిరిగానే అన్ని సేవలు యథావిధిగా నిర్వహిస్తామని వెల్లడించారు. పితృ కార్యక్రమాల కోసం పుష్కరిణి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పితృకార్యక్రమాలకు వచ్చే భక్తులు ఈ ఏర్పాట్లను వినియోగించుకోవాలని కోరారు.



**వ్రత సామగ్రి ఉచితం**

సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనే మహిళా భక్తులకు దేవస్థానం తరపున పసుపు, కుంకుమ, అక్షింతలు, వ్రత తోరాలు, అరటిపళ్లు, విడిపూలు, గాజులు, రవికల గుడ్డ, లక్ష్మీ రూపు, అమ్మవారి చిన్న ఫొటో తదితర వ్రత సామగ్రిని ఉచితంగా అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. వివాహమైన మహిళలు మాత్రమే ఈ సామూహిక వ్రతాల్లో పాల్గొనాలని సూచించారు. దేవస్థానంలో క్లోక్‌రూమ్ సదుపాయం లేనందున భక్తులు విలువైన వస్తువులు, ఆభరణాలు తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. వెంట తెచ్చుకునే వస్తువుల భద్రతకు భక్తులే బాధ్యత వహించాలని సూచించారు. భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తమ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మాత్రమే వ్రతాల్లో పాల్గొనాలని దేవస్థానం అధికారులు కోరారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు భక్తులు దేవస్థానం సిబ్బంది సూచనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గంజాయి సమాచారం ఇచ్చి బహుమతి గెలుచుకోండి.. అంటున్న కాకినాడ జిల్లా పోలీసులు
# "రైజ్ ఎగైనెస్ట్ గంజా" పేరుతో భారీ అవగాహన సదస్సు నిర్వహించిన కాకినాడ జిల్లా పోలీస్

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

కాకినాడజిల్లాఎస్పీజి. బిందుమాధవ్,ఆధ్వర్యం లో మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు "రైజ్ ఎగైనెస్ట్ గంజా" పేరుతో విద్యార్థులు, యువత మరియు ప్రజలకు గంజాయికి వ్యతిరేకంగా విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులతో పాటు విద్యార్థులు, యువత మరియు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం "రైజ్ ఎగైనెస్ట్ గంజా" పోస్టర్ ను ఎస్పీ చేతుల మీదుగా విడుదల చేశారు.

"సమాచారం ఇవ్వండి -- సమాజాన్ని కాపాడండి", "గంజాయి రహిత సమాజం -- మనందరి బాధ్యత" అనే నినాదాలతో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

గంజాయికి సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, విలువైన సమాచారాన్ని అందించిన వారికి తగిన బహుమతి కూడా



అందజేస్తామనిజిల్లాఎస్పీ బిందుమాధవ్,తెలిపారు.

గంజాయి సమాచారాన్ని ఇలా అందించండి:

1972 -- గంజాయి సమాచారం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

112 -- అత్యవసర పోలీసు సేవలు? కాకినాడ పోలీస్ వాట్సాప్ నంబర్: 9494933233

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడమే కాకుండా, తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం లేదా అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత తమ భవిష్యత్తును కాపాడుకోవడంతో పాటు, మాదకద్రవ్యాల నిర్మూలనలో బాధ్యతాయుతమైన పౌరులుగా భాగస్వాములు కావాలని, గంజాయి వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ఇతర అనర్థాలను తెలిపారు.

అనంతరం గంజాయి రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, స్థానిక ప్రజలు మరియు పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ గారు ప్రతిజ్ఞ చేయించారు. గంజాయిని పూర్తిగా నిరాకరిస్తామని, మాదకద్రవ్యాల వినియోగానికి



దూరంగా ఉంటామని, సమాజంలో గంజాయి నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

మాదకద్రవ్యాల రహిత కాకినాడ జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కాకినాడ జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు

ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, పోర్ట్ ఇన్స్పెక్టర్ పి. సునీల్ కుమార్, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగ దుర్గారావు, టూటౌన్ ఇన్స్పెక్టర్ మజ్జి అప్పలనాయుడు, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డి. కృష్ణ చైతన్య, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాసరావు, తిమ్మాపురం ఎస్సై వై. గణేష్ కుమార్, ఎస్బీ ఎస్సై శోభన్ కుమార్, పోలీసు సిబ్బంది, వివిధ కళాశాలలకు చెందిన సుమారు 1,200 మంది విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో సముద్ర తీర భద్రతను మరింత కఠినతరం చేయాలి:
# - డీఆర్వో డా.డి. తిప్పేనాయక్.

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 202

జిల్లాలోమత్స్యకారులభద్రతనుదృష్టిలోఉంచుకుని సముద్ర తీర భద్రతను మరింత కఠినతరం చేయాలనిజిల్లారెవెన్యూఅధికారిడా.డి.తిప్పినాయక్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో డా.డి. తిప్పేనాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రణాళిక, మత్స్య, మరైన్ పోలీస్, ఏపీ మారిటైమ్ బోర్డ్, అటవీ, రిలయన్స్ ఫౌండేషన్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం డీఎస్పీ ఎస్.కిరణ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన ఈ సమావేశంలో తీర ప్రాంత భద్రత, మత్స్యకారుల రక్షణ మరియు తీర ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను ఈ సందర్భంగా చర్చించారు.

ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. సముద్ర తీర ప్రాంతంలో భద్రతను పటిష్టం చేసేందుకు మత్స్య శాఖ, మరైన్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమైన ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల వద్ద మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లు, సాగరమిత్రులు పర్యవేక్షణ



చేయాలని ఆయన సూచించారు. సముద్ర గస్తీ ముమ్మరం చేయడానికి, అత్యవసర సహాయక చర్యల కోసం మరైన్ పోలీసు సిబ్బందికి రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, ఇందులో భాగంగా లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్, రెస్క్యూ త్రో బ్యాగ్‌లతో కూడిన తాడులు, స్విమ్మింగ్ సూట్ అక్వాటిక్ డ్యూటీ వేర్‌లను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో కంప్యూటర్ వ్యవస్థలు, సమాచార మార్పిడి, అత్యవసర సేవా పరికరాలు 24 గంటలూ నిరంతరం పనిచేసేలా తగిన బ్యాకప్ బ్యాటరీలతో కూడిన నిరంతర విద్యుత్ సరఫరా (యూపీఎస్) వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రస్తావించారు.

కాకినాడ ఎన్టీఆర్ బీచ్ వద్ద రద్దీగా ఉండే దినాలలో సముద్ర తీరాలలో ప్రజలను అప్రమత్తం చేయడానికి పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్, వాచ్ టవర్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించడానికి, అలల ఉధృతిని ముందే తెలియజేయడానికి, అత్యవసర ప్రకటనలు చేయడానికి ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే ఎత్తైన ప్రాంతాలలో నిర్మించే వాచ్ టవర్ల ద్వారా ప్రమాదాలను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు.

వారాంతాలు, సెలవు దినాలు, పండుగ సమయాలలో తీర ప్రాంతాలకు వచ్చే విపరీతమైన జనసందోహాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రొఫెషనల్ స్విమ్మర్లు, లైఫ్‌గార్డులను నియమించాలని ఆయన తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ఎన్టీఆర్ బీచ్, సూర్యారావుపేట బీచ్ ఇతర బీచ్ ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తీర ప్రాంత ప్రజల రక్షణే ధ్యేయంగా తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో అధికారులకు సూచించారు.

సమావేశంలో సీపీవో పి. త్రినాథ్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ హెచ్‌సిఎస్ మహమ్మద్ ఫిరోజ్ హుస్సేన్, తాళ్లరేవు ఏడీఎఫ్ వి.అనురాధ, కేఎస్‌పీఎల్ ముఖ్య భద్రతా అధికారి ఎన్. ఎల్. శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ అధికారి సి.శ్రీ దీప్తి, వాకలపూడి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సీఐ టి.రామ్మోహన్ రెడ్డి, ఎస్ఐ పి.సురేష్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి బి.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ బర్త్‌డేకు.. 'ఆరోగ్య' కానుక...
# పిఠాపురంలో 365 రోజుల క్యాన్సర్ నివారణ కార్యక్రమం ప్రారంభం...

**'పిక్--4 క్రాప్'తో ఏడాది పొడవునా అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు..**

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్నిప్రజాసేవకుఅంకితంచేస్తూపిఠాపురం లో బృహత్తర ఆరోగ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'ఆరోగ్య పిఠాపురం' లక్ష్యంగా ఏడాది పొడవునా నిర్వహించనున్న 365 రోజుల 'పిక్--4 క్రాప్' (పవన్ ఇనిషియేటివ్ కేర్ ఫర్ క్యాన్సర్ రీచ్ అవుట్ ప్రోగ్రామ్)ను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ బుధవారం ప్రారంభించారు. డాక్టర్ బుర్రా దివ్య రాజ్ ఆధ్వర్యంలో, డాక్టర్ గన్ని భాస్కరరావు మార్గదర్శకత్వంలో, డాక్టర్ తరుణ్ పర్యవేక్షణలో పీ4 (జీరో పావర్టీ) భాగస్వామ్యంతో ఎస్‌హెచ్ ఫౌండేషన్, నియో--జీఎస్ఎల్ సంస్థలు, ఆసుపత్రులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

**జన్మదినం.. జనసేవకు వేదిక**

ప్రజాప్రతినిధులజన్మదినాలను కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలుగా మలచడం అభినందనీయమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజల్లో ముందస్తు అవగాహన పెంచడం, ప్రతి ఒక్కరూ అవసరమైన




సమయంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడంముఖ్యమన్నారు.

ప్రభుత్వ యంత్రాంగం, వైద్య నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ఆరోగ్యకరమైనసమాజనిర్మాణంసాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**మూడు రకాల క్యాన్సర్లపై ప్రత్యేక దృష్టి**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం ఒక్కరోజు వేడుకకే పరిమితం కాకుండా ప్రజలకు నిరంతర సేవ అందించాలనే సంకల్పంతో 'ఆరోగ్య పిఠాపురం' కార్యక్రమాన్ని చేపట్టామని డాక్టర్ బుర్రా దివ్య రాజ్ తెలిపారు. 'పిక్--4 క్రాప్' ద్వారా పిఠాపురం నియోజకవర్గంలో ఏడాది పొడవునా క్యాన్సర్‌పై అవగాహన, నివారణ, ముందస్తు గుర్తింపు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లకు సంబంధించినిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు



తెలిపారు. పొగాకు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. పరీక్షల్లో వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన వారికి రిఫరల్ సేవలతో పాటు తదుపరి వైద్యం, చికిత్సకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామన్నారు.

**ప్రారంభంలో ఉచిత మెగా వైద్య శిబిరం**

ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సాధారణ వైద్యం, ఎముకల వైద్యం, స్త్రీ వైద్యం, దంత వైద్యం, క్యాన్సర్ వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు ఉచిత పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి తక్షణ చికిత్స, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాడా పీడీ డాక్టర్ ఎన్.శివరాం ప్రసాద్,పిఠాపురం కమిషనర్ రాజేశ్వరరావు, వైద్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కత్తిపూడి లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

శంఖవరం మండలం కత్తిపూడిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 17 వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి స్మరించుకుంటూ ప్రజలకు అందించిన సంక్షేమం కోసం పలువురు వార్తలు గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రి గాని కాకుండా ప్రజలకు సంక్షేమ అందించిన



ఒక మహనీయుడుగా నిలిచారని కొనియాడారు. రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేష్ ,జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీ కూచిమంచి సూర్యప్రకాష్, , గౌతు వాసురాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి పెయ్యల రాజా, ఎంపీటీసీ సభ్యులు చల్లా ప్రసాద్, చప్పా రాంబాబు, జీలకర్ర లక్ష్మణ్, తోటాడ సన్నీ, ఆకుల నల్లబాబు, పెయ్యల రాజు, మిరియాల పద్మావతి, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ అధికారా... లీడరా?

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వ అధికారి హోదాలో ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా ఒక రాజకీయ పార్టీ నాయకుడిలా వ్యవహరించిన ముమ్మిడివరం మున్సిపల్ కమిషనర్ పి. రవివర్మ ను సస్పెండ్ చేయాలని వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారా లేక పొలిటికల్ లీడరా అని ఆయన ప్రశ్నించారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మంటపంలో రాజకీయ నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రవివర్మ OG గెటప్‌లో పాల్గొని కేక్ కటింగ్ వేడుకల్లో పాల్గొనడం సివిల్ సర్వీస్ ప్రవర్తనా నియమావళికి పూర్తి విరుద్ధం. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రజాసేవ చేయాల్సిన అధికారి నిష్పాక్షికతను వదిలేసి, ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలా డ్రెస్ కోడ్ ధరించి ప్రత్యక్షంగా పాల్గొనడం అత్యంత శోచనీయం.సర్వీస్ రూల్స్‌ను ఉల్లంఘించి ఒక రాజకీయ పార్టీ నేతగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ పి. రవివర్మపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేయాలని వైస్సార్సీపీ తరపున డిమాండ్ చేస్తున్నాం. జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులు ఈ ఘటనపై వెంటనే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలి. ప్రభుత్వ అధికారులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పాలి. నిబంధనలు దాటి ప్రవర్తించిన కమిషనర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

## జంట నగరాల్లో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు





ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

దేశంలోనేమొట్టమొదటిసారిగా ఫీజు రియంబర్స్మెంట్ఏర్పాటుచేసిఎంతోమందివిద్యార్థులనుచదివించినమహోన్నతవ్యక్తిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పెద్దాపురంనియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. బుధవారం వైయస్‌రాజశేఖర్‌రెడ్డివర్ధంతి పురస్కరించుకునిపెద్దాపురం నియోజకవర్గం సిరివాడ కాండ్రకోట పెద్దాపురం సామర్లకోట పట్టణాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు వైసీపీనాయకులతో కలిసి దొరబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను,ఆయనచేసిన పరిపాలనను స్మరించుకుంటూ దేశ వ్యాప్తంగా వాడవాడలా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహిస్తూ నివాళులర్పించడంజరుగుతుందని అన్నారు.మెట్ట మొదటి సారిగా ఆరోగ్య శ్రీ వంటి పథకాన్ని పెట్టి ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టిన మహానుభావుడు రాజశేఖరరెడ్డి అని,ఆయన మరణించి 17 సంవత్సరాలు గడిచిన కోట్లాది మంది గుండెల్లో సుస్థిరమైన స్థానం డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి స్పందించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలను స్మరించుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు





17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.. బైక్ ర్యాలీ నిర్వహణ..

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వంగా గీత ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బైక్ ర్యాలీగా పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వరకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ప్రజలకు చేసిన సేవలను, సంక్షేమ పాలనను నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 23 వార్డులకు ఎన్నికల సన్నాహాలు.. పోలింగ్ కేంద్రాల పరిశీలించిన కమీషనర్



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

:రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గొల్లప్రోలు పురపాలక సంఘం 20 వార్డుల నుంచి 23 వార్డులకు విస్తరించేందుకు ప్రభుత్వ గెజిట్ ఆమోదం లభించిన నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. ఈ క్రమంలో పురపాలక కమిషనర్ దివిజ సంపతి పట్టణంలోని ప్రస్తుత పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.కొత్తగా ఏర్పాటు చేయాల్సిన పోలింగ్ స్టేషన్లకు అనువైన ప్రాంతాలను పరిశీలించడంతో పాటు, ఇప్పటికే ఉన్న కేంద్రాల్లో మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన చోట తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు మండల విద్యాశాఖ అధికారి బీవీఎస్ ప్రసాద్, పురపాలక కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రదానం చేయడి మారో ఇద్దరికి చూపు ఇవ్వండి అటూ ర్యాలీ..

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



ఏలేశ్వరం నగర పంచాయతీ స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆస్పత్రి సూపరెండేట్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సహచర డాక్టర్లు సిబ్బందితో 41వ నేత్ర దాన పక్షోత్సవాలలో భాగంగా ఏలేశ్వరం పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ లు మాట్లాడుతూ వ్యక్తి మరణానంతరం ఒకమనిషి నేత్ర దానం చేపడితే ఆది ఇద్దరు మనుషులకు చూపు నిస్తుందని అన్నారు.మనిషి జీవితం ఒకసారి అయితే తన కళ్ళు రెండు జీవిత కాలాలు పనిచేస్తుందని తెలిపారు. నేత్రదానంపై అపోహాలు నమోదుని నేత్రదానం చేసి మరొకరికి చూపునిచ్చే విధంగా పరిణితి చెందాలని ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, ఆప్థాలిన్ అసిస్టెంట్ ,ప్రియాంక, లాబ్ టెక్నీషియన్ రవి, హెడ్ సిస్టర్ పరిమళ, స్టాఫ్ నర్సులు, శానిటేషన్ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఆస్పత్రికి సిబ్బంది పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి.... ఎంపీటీసీ సమ్మంగి దుర్గాప్రసాద్

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



పేదల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పెదపూడి ఎంపీటీసీ సమ్మంగి దుర్గాప్రసాద్ కొనియాడారు పెదపూడి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ మీసాల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ సమ్మంగి దుర్గాప్రసాద్ మాజీ సర్పంచ్ మార్ని కామరాజు చౌదరి చేనేత సంఘ నాయకులు పప్పు సింహాచలం ముఖ్య అతిథులుగా పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన మహానేత అని కొనియాడారు. ముఖ్యంగా రైతుల కోసం ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అత్యవసర సేవలు, పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలనే లక్ష్యంతో పరిపాలన సాగించిన నాయకుడు వైఎస్సార్ అని వారు పేర్కొన్నారువైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. అనంతరం వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం వృద్ధులకు పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకర సాయిబాబు ఈదేటి రాంబాబు కాకర రామచంద్రరావు పందిరి సూరిబాబు సేవ సత్యనారాయణ మార్ని వెంకట్రావు అందుగుల అబ్బు తిప్పాన వెంకటరమణ మరడ పెద్ద సత్తిబాబు సిమ్మ శ్రీను కాకర ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు,

## పెద్దాపురం నియోజకవర్గం నుంచి పిఠాపురానికి భారీ బైక్ ర్యాలీ: ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026





పెద్దాపురం నియోజకవర్గం ఇంచార్జ్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

వెయ్యి ద్విచక్ర వాహనాలతో పిఠాపురానికి తరలివచ్చిన జనసేన శ్రేణులు

సామర్లకోట: జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పెద్దాపురం నియోజకవర్గం ఇంచార్జ్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో బుధవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

సుమారు వెయ్యి ద్విచక్ర వాహనాలతో పెద్దాపురం నియోజకవర్గం నుంచి జనసేన నాయకులు, యువత, కార్యకర్తలు భారీ సంఖ్యలో పిఠాపురం నియోజకవర్గానికి తరలివచ్చారు. సామర్లకోట పట్టణంలోని బ్రౌన్‌పేట సెంటర్ వద్ద తుమ్మల రామస్వామి బాబు గారు జెండా ఊపి బైక్ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు.

సామర్లకోట నుంచి జి. రాగంపేట, వడ్లమూరు, గోరింట, పులిమేరు,దివిలి మీదుగా విరవ విరవాడ గ్రామాల మీదుగా ర్యాలీ కొనసాగి పిఠాపురంలోని ఆర్ఆర్బీ హెచ్ఆర్ గ్రౌండ్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుంది. జనసేన జెండాలతో అలంకరించిన వాహనాలు, నినాదాలతో ర్యాలీ సాగడంతో మార్గమంతా పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఒక పెద్ద పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో కూడా పార్టీ శ్రేణులు, యువత ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ యువజన విభాగ నిర్మాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ గారు ముఖ్య అతిథిగా హాజరవుతారని, కాకినాడ జిల్లాకు చెందిన వివిధ చైర్మన్లు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.

పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు యువత ముందుండాలని తుమ్మల రామస్వామి బాబు పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కార్యకర్తలు చూపిస్తున్న ఉత్సాహం అభినందనీయమని అన్నారు.

ఈ భారీ బైక్ ర్యాలీలో పెద్దాపురం నియోజకవర్గంలోని జనసేన నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా 125వ వారం మాతృత్వం కార్యక్రమం

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026






రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా, మన పెద్దాపురం గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమం 125వ వారం వేడుకగా పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం బంగారమ్మ గుడి వీధి జనసేన కార్యకర్తలు గొంతిన శ్రీను మరియు ఏడాకుల దుర్గాప్రసాద్ సహాయ సహకారాలతో నిర్వహించబడిందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజా సూరిబాబు రాజు హాజరయ్యారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజ్ కుమార్ , హెడ్ నర్స్ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన పెద్దాపురం గ్రూప్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ 124 వారాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, నేడు 125వ వారం మాతృత్వం కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ 125 వారాల ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్క దాతకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా 125వ వారం పురస్కరించుకుని ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేకంగా వేసిన తల్లీబిడ్డ ఆర్ట్ (రంగవల్లి) అందరినీ విశేషంగా ఆకట్టుకుందని, మన పెద్దాపురం గ్రూప్ తెలిపారు.

ఈకార్యక్రమంలో

బంగారమ్మ గుడి వీధికి చెందిన జనసేన కార్యకర్తలు చింతల సూర్యచంద్ర గోకేడ సత్తిబాబు, కందికొండా రాజశేఖర్, చింతల దుర్గాప్రసాద్ మరియు పట్టణ కార్యకర్తలు గున్ని, కఠారి శ్రీను, లక్ష్మణ్, దివాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో 'జై కొట్టు' జోష్.. వేలాది బైక్‌లతో యువత సందడి..

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026







జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం వేదికగా జనసేన పార్టీ యువజన విభాగం 'జై కొట్టు'ను ఘనంగా ఆవిష్కరించారు. జనసైనికులు, వీరమహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొనడంతో పిఠాపురం నియోజకవర్గం పండగ వాతావరణాన్ని తలపించింది.

వేలాది బైక్‌లతో భారీ ర్యాలీజై కొట్టు' ఆవిష్కరణ కార్యక్రమానికి కాకినాడ జిల్లా నలుమూలల నుంచి యువత వేలాది ద్విచక్ర వాహనాలతో చిత్రాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీగా పిఠాపురం కార్యక్రమ వేదికకు తరలివచ్చారు. జనసేన జెండాలతో అలంకరించిన బైక్‌లు, "జై జనసేన.. జై పవన్ కళ్యాణ్" నినాదాలతో ర్యాలీ సందడిగా సాగింది.

**అలరించిన 'జై కొట్టు' గీతం**

యువతలో ఐక్యత, ఉత్సాహం, పోరాట స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'జై కొట్టు' పేరుతో ప్రత్యేక లోగోను రూపొందించారు. కార్యక్రమం కోసం రూపొందించిన ప్రత్యేక గీతం, ఆడియో--విజువల్ ప్రదర్శనలు యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి.

నాదెండ్ల చేతుల మీదుగా కేక్ కటింగ్

జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, కళ్యాణం శివ శ్రీనివాసరావు, పెండెం దొరబాబు, తోట సుధీర్, తలాటం సత్య, చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు, యువత హాజరై 'జై కొట్టు' ఆవిష్కరణకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.

## 22ఏ, రీ సర్వేలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.





**త్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026**

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో రీసర్వేకు ఎంపికైన (70) గ్రామాలలో సర్వే కొనసాగుతుందని, పకడ్బందీగా సర్వేలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, డిస్టిక్ కలెక్టర్ స్నేహ శబరిష్, బుధవారం జిల్లాలోని తొర్రూరు మండల కేంద్రంలో రీ సర్వేకు ఎంపికైన జమిస్తాన్పురం, కానాపురం, వెంకటాపురం, కర్కాల, గోపాలగిరి, మడిపల్లి ( 6) గ్రామాలలో ఈరోజు జమస్తాన్పూర్ లో జరుగుతున్న రీసర్వేలు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు, ఈ సందర్భంగా ఇప్పటివరకు గ్రామంలో (190) ఎకరాల పట్టా భూములను సర్వే చేయడం జరిగిందని, జులై 10 నుండి సర్వే కొనసాగుతుందని, లక్ష్యం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,

అనంతరం తొర్రూరు తహసిల్దార్ కార్యాలయంలో 22ఏ, పై నిషేధిత జాబితాలో వ్యవసాయతర భూముల ను సక్రమంగా గుర్తించాలని, భూ సమస్యలకు సంబంధించి రికార్డులలో ఎక్కడైనా వ్యవసాయ తర భూముల ప్రభుత్వ కార్యాలయాలు స్కూలు సబ్ స్టేషన్ తదితర అంశాలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వ సూచించిన ప్రకారం 22 ఏ, ను పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు, కార్యాలయ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలని సూచించారు,

ఈ పర్యటనలు కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆదివాసీ గిరిజన విభాగం ఆదేశానుసారం జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు గజేంగి నందయ్య సమావేశం




**త్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026**

రాష్ట్ర ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ గిరిజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆదేశానుసారం జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు గజేంగి నందయ్య గిరిజన విభాగం అధ్యక్షులు లావుడ్యా సురేంధర్ నాయక్ గారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది..

ఇట్టి సమావేశానికి రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షెడ్మాకి ఆనంద్ రావు అబ్జర్ వైజర్ గా రావడం జరిగింది..

ఆనంద్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రేస్ పార్టీ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని చెప్పారు. అదే విదంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా,మండల అధ్యక్షుల నియామకం కోసం దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని తెలిపారు, అందులో భాగంగా డీసీసీ గిరిజన విభాగం నూతన అధ్యక్షులను ఎన్నుకోవాలని చెప్పారు..ఇట్టి విషయం పై జిల్లా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ , స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు , వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , చొప్పదండి ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం మరియు డీసీసీ జిల్లా అధ్యక్షుల గార్లతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని జిల్లా గిరిజన విభాగం అధ్యక్షులు సురేంధర్ నాయక్ తెలిపారు..

ఈరోజు కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలల ఫీజు బకాయిలు చెల్లించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వినతి పత్రం



**త్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026**

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం తెలంగాణ రాష్ట్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ తీర్మానం మేరకు ఈరోజు జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ని స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మరియు డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ,నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శాతవాహన యూనివర్సిటీ అసోసియేషన్ మాజీ సెక్రటరీ శ్రీపాద నరేష్, చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, నేతాజీ వొకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి తమ ఫీజు బకాయిల గురించి ప్రభుత్వంతో ముఖ్యమంత్రి తో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా చూడాలని చెప్పారు.

ఎమ్మెల్యే ఈ విషయంపై మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే సానుకూలంగా స్పందిస్తుందని, అందుకు గాను ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తాను కూడా తీసుకువెళ్తానని ప్రభుత్వం డిగ్రీ కళాశాల పట్ల సానుభూతితో ఉండదని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు.

## వంద రోజుల్లో స్వర్గం చూపిస్తామని.. వెయ్యి రోజులుగా నరకం

- బి ఆర్ ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫైర్లి
- నాగారం చౌరస్తాలో బిఆర్ఎస్ మహా ధర్నాలి
- హాజరైన కీసర మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు జలాల్పురం సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ నాయకులు
- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలతో కూడిన 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన



**త్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా.. టిఆర్ఎస్ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ వెయ్యి రోజులపాలన విఫలమైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాంపల్లి చౌరస్తాలో మహా ధర్నా చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కీసర మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఈ 1000 రోజులను 'క్రిమినల్ వేస్ట్' అని, పాలన 'ప్రజా పీడన' అని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం అబద్ధాలు, అజ్ఞానం, అరాచకం, అవినీతితో నిండిపోయిందని, అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామని చెప్పి.. 1000 రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారని విమర్శించారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నెరవేర్చని హామీలను 420 అడుగుల ఫ్లెక్సీ రూపంలో రూపొందించి ప్రదర్శించారు. ఈ ధర్నాలో ఉమ్మడి కీసర మండల బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు జలాల్పురం సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ,పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి చదువుపై పూర్తి దృష్టి సారించాలి: జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**త్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026**



మహబూబాబాద్ జిల్లా(సెప్టెంబర్ 02)పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మగూడెం ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు, మొబైల్ వినియోగం, వ్యక్తిగత భద్రత మరియు విద్యార్థుల భవిష్యత్తుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినులతో నేరుగా మాట్లాడి పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాల సంఖ్యతో పాటు వాటి రూపాలు కూడా మారుతున్నాయని, విద్యార్థులు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, అపరిచిత వ్యక్తులతో చాటింగ్ మరియు ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ లు వంటి సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, యాప్‌లు మరియు ఆన్‌లైన్ ఆఫర్లకు దూరంగా ఉండాలని తెలిపారు.

మొబైల్ ఫోన్‌ను అవసరానికి మించి ఉపయోగించడం వల్ల విద్యార్థుల చదువు, ఏకాగ్రత మరియు భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. మొబైల్‌ను జ్ఞానాన్ని పెంచుకునేందుకు ఉపయోగించుకోవాలని, సమయాన్ని వృథా చేసే సోషల్ మీడియా, రీల్స్, అనవసరమైన గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులు చదువుపై ఎలా దృష్టి పెట్టాలి, సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, లక్ష్యాన్ని ఎలా నిర్దేశించుకోవాలి అనే అంశాలపై ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రతిరోజూ ఒక నిర్దిష్ట ప్రణాళికతో చదువుకోవాలని, అర్థం కాని విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, ఇతరులతో తమను తాము పోల్చుకోకుండా తమ లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని తెలిపారు.

"వైఫల్యం విజయానికి ముగింపు కాదు.. విజయానికి వేసే తొలి అడుగు. ఒకసారి విఫలమయ్యామని నిరాశ చెందకుండా, ఆ వైఫల్యం నుంచి పాఠం నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలి" అని విద్యార్థులకు సూచించారు.

ఎలాంటి సమస్య ఎదురైనా భయపడి మౌనంగా ఉండవద్దని, "చీకటిలో దాక్కోకండి.. మీ గొంతును వినిపించండి. మీకు ఎదురయ్యే సమస్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురండి" అని ఎస్పీ తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, సోషల్ మీడియాలో ఇబ్బందులు కలిగించినా, సైబర్ మోసానికి గురైనా వెంటనే నమ్మకమైన పెద్దలకు తెలియజేసి పోలీసులను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులు తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను గుర్తించి, మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్పీ ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఇతర సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు.

అనంతరం రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన "బి సైబర్ వైస్ లార్డ్ గణేశా టీచిస్ అస్ " అవగాహన పోస్టర్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆవిష్కరించారు.



గణేష్ ఉత్సవాల సందర్భంగా విరాళాల పేరుతో వచ్చే నకిలీ క్యూఆర్ కోడ్‌లు, ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆన్‌లైన్ ఆఫర్లు తదితర వాటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఓటీపీ లు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఎటిఎం /డెబిట్ కార్డు వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించవద్దని తెలిపారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. సమయానికి ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులతో నేరుగా ఇంటరాక్ట్ అవుతూ వారి సందేహాలను తెలుసుకుని, సైబర్ నేరాలు, మొబైల్ వినియోగం, చదువు, వ్యక్తిగత భద్రత తదితర అంశాలపై ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సైబర్ సెల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమిస్తాం:పి ఆర్ టి యు







**త్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026**

ఆత్మకూర్ మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా జాప్యం చేయకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని పిఆర్టియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సి గడువు ముగిసి ఇప్పటికే మూడు సంవత్సరాలు పూర్తయినా, 12వ పిఆర్సి కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. గతంలో నియమించిన పి ఆర్ సి కమిషన్ చైర్మన్ కేవలం ఏడు నెలలకే ఎటువంటి నివేదిక సమర్పించకుండా రాజీనామా చేసి, దాదాపు రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు కొత్త పిఆర్సి కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవడం, చైర్మన్‌ను నియమించకపోవడం ప్రభుత్వ నిబద్ధతపై అనేక సందేహాలకు తావిస్తోందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంయమనంతో వ్యవహరిస్తూ రెండేళ్లకు పైగా ఓపికతో వేచి చూశాయని తెలిపారు. అయితే, సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆత్మకూరు మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.ప్రదీప్ కుమార్, జి.హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి పి ఆర్ టి యు సభ్యత్వ నమోదును చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్ టియు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు పి.నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, డి.రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహేశ్వర రావు, ఖాజా, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పి ఆర్ టి యు నాయకులు మాట్లాడుతూ ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని, లేనిపక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లందరినీ ఐక్యం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని సయ్యద్.చాంద్ బాష స్పష్టం చేశారు.

పి ఆర్ టి యు ప్రధాన డిమాండ్లువెంటనే 12వ పి ఆర్ సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలనీ, పిఆర్సి కమిషన్ నివేదిక సమర్పించే వరకు 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 5 విడతల డీఏలను వెంటనే విడుదల చేయాలనీ, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని అవకాశాలను వినియోగించి టెట్ ను రద్దు చేయాలనీ, 2022 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలనీ, సిపిఎస్ ను రద్దు చేసి, 1 సెప్టెంబర్ 2004 తర్వాత ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులకు శాశ్వత పెన్షన్ పరిష్కారం కల్పించాలనీ, పెండింగ్‌లో ఉన్న డిఎ అరియర్స్, 11వ పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలనీ, సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించి 2018 జూలై, 2019 జనవరి డీఏ బకాయిలను అన్ని విడతల్లో పూర్తిగా చెల్లించాలనీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన అన్ని ఆర్థిక బకాయిలను కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి దశలవారీగా చెల్లించాలనీ అన్నారు.

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం ఇకపై జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పి ఆర్ టి యు నాయకులు డిమాండ్ చేశారు

## శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**త్రినెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026**

ఆలయ అభివృద్ధిలో బాగంగా భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మాణానికి రూ.5,00,000/-(ఐదు లక్షలతో) సహకారం..





కల్వకుర్తి పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతికుటుంబంసుఖసంతోషాలతో,ఆయురారోగ్యా లతో,పాడిపంటలతో,సిరిసంపదలతోవర్ధిల్లాలనిఅమ్మవారినిప్రా ర్థించారు.అనంతరం శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద రేకుల షెడ్ నిర్మాణానికి రూ.5,00,000 ఐదు లక్షల రూపాయలు తనవంతు సహకారంగా ఆలయ కమిటీ సభ్యులకు చెక్ రూపకంగా అందజేశారు.భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలోఉంచుకునిఆలయాల్లోమౌలికసదుపాయాలకల్పనకుస హకరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.అమ్మవారి సన్నిధిలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు రేకుల షెడ్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ఆలయ కమిటీ కోరిక మేరకు అభివృద్ధికి తన సహకారం అందించడం జరిగిందని ఆలయాల అభివృద్ధికి తనవంతు తోడ్పాటు ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో కల్వకుర్తి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలనికోరుకుంటున్నాననితెలియజేశారు.

అనంతరం పట్టణంలోని ఈధమ్మ మాంధాత బోనాల ఉత్సవాలలో కూడా పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొనితీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సేవా భావాన్ని అభినందిస్తూ ఆలయ అభివృద్ధికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపుతూ అమ్మవారి ఆశీస్సులతో గొప్ప స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాములపాడులో ఘనంగా కామ్రేడ్ రామకృష్ణ 9వ వర్ధంతి సంతాప సభ





ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

పాములపాడు మండలంలోని రైతులు, కార్మికులు, నిరుపేదల గుండెల్లో గుడు కట్టుకున్న కామ్రేడ్ రామకృష్ణ 9వ వర్ధంతి సంతాప సభ ను స్థానిక మండల కేంద్రమైన పాములపాడు లోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ రామకృష్ణ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం.సి.నారాయణ, సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్.బాలయ్య టి.వెంకటేశ్వరావు, ప్రజాసంఘాల నాయకులు కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణ పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో జన్మించారని అన్నారు. ఆయన ఆత్మకూరు పరిసర ప్రాంతాలలో నిరుపేదలు, రైతులు, బడుగు బలహీన, తాడిత, పీడిత వర్గాల కొరకు నిరంతరం అలుపెరుగని అనేక పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. ముఖ్యంగా లింగాల, ఇస్కాల, శివపురం గ్రామాల లిఫ్ట్ ఇరిగేషన్లను సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వారు తెలిపారు. అలాగే వెలుగోడు రిజర్వాయర్ కు వన్ ఆర్ తూము నిర్మించడంలో ముందుండి నడిపించి కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. అంతే కాకుండా ఉమ్మడి కర్నూలు జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, రైత్వారి ఎడిటర్ గా పనిచేశారని పేర్కొన్నారు. ఆయన 2016, సెప్టెంబర్ నెలలో హఠాత్తుగా మరణించడం పార్టీకి, రైతు సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏసేపు, రైతు సంఘం నాయకులు రాజు, టి.అశ్విని, టి.లోహిత్, ధనుష్, మాల మహానాడు నాయకులు అంకన్న, డక్క.శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మహానేత వైయస్ఆర్‌కు ఘన నివాళులర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

దివంగత ముఖ్యమంత్రి,మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి , 17వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని స్థానిక గడియార స్తంభం సెంటర్ నందు ఏర్పాటు చేసిన మహానేత వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,అనంతరం బైక్ ర్యాలీగా తూర్పు వీధి నందు ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు .ఈ సందర్భంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ,, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలను,పేద ప్రజల అభ్యున్నతికి ఆయన అమలు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలనుస్మరించుకున్నారు.రైతులు,పేదలు,విద్యార్థులు,మహిళలు,వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మహానేత వైయస్ఆర్ పనిచేశారని పేర్కొన్నారు.మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి , ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని,ఆయన ఆశయాలు మరియు ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.ప్రజల కోసం నిరంతరం పరితపించిన మహానేత.పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ,కి 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులుమహానేత ఆశయాలు చిరస్థాయి వైయస్ఆర్ పేరు ప్రజల గుండెల్లో కలకాలం నిలిచి ఉంటుంది.

## మార్కాపురంలో మహానేత వైఎస్ఆర్ కు ఘన నివాళి వైఎస్ఆర్ కి భారతరత్న ప్రకటించాలి -డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026



దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు మరువలేనివని, పేద ప్రజల అభ్యున్నతికి ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ పనిచేశారని, ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించిన మహానేతకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజల కోసం నిరంతరం పరితపించిన మహానేత...

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత...

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కి 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, మార్కాపురం నియోజకవర్గ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ ఖాసిం వలి, మార్కాపురం నియోజకవర్గ కేకేసీ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పఠాన్ రసూల్ ఖాన్, పఠాన్ హసన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు






ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

జనసేన పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.దీంట్లో భాగంగా కోరుట్లలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి నంది చౌరస్తాలో కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వోడ్నాల రామారావు మాజీ కోరుట్ల నియోజకవర్గం పిఓసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు, వీర మహిళ వోడ్నాల సౌజన్య హడక్ కమిటీ సభ్యురాలు, మాసం విజయ్ కుమార్, దాసోహం అనిల్, కట్టా రంజిత్, తుమ్మ సురేష్, కోటగిరి సంపత్, ఉషకొల శశి, ప్రణీత్, రాకేష్, రాజు, గణేష్, నరహరి, జన సైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భైంసాలో రాత్రి 10 దాటితే దుకాణాలు బంద్.నిబంధనలు ఉల్లంఘించిన పాన్ షాప్ యజమానిపై కేసు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

భైంసా పట్టణంలో రాత్రి 10 గంటల తర్వాత దుకాణాలు తెరిచి ఉంచుతున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

ఇందులో భాగంగా తేదీ 01-10-2026 రాత్రి 10.40 గంటల తర్వాత కూడా మటన్ మార్కెట్ వద్ద పాన్ షాప్ నడుపుతున్న ఎం.డి. ఇమ్రాన్ అనే దుకాణ యజమానిపై భైంసా టౌన్ పోలీసులు చట్టప్రకారం కేసు నమోదు చేశారు.

రాత్రి 10 గంటల తర్వాత కూడా షాపులు తెరిచి ఉంచడం వల్ల అనవసరంగా జనం రోడ్లపైకి వస్తున్నారని, ముఖ్యంగా మద్యం సేవించిన వ్యక్తులు గుమిగూడి గొడవలకు, దాడులకు పాల్పడుతూ



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రత, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో భైంసా పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల యజమానులు రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ తమ దుకాణాలను తెరిచి ఉంచరాదని భైంసా టౌన్ పోలీసులు సూచించారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అంతేకాకుండా ప్రజలు కూడా రాత్రి వేళల్లో అనవసరంగా బయట తిరగకుండా పోలీసులకు సహకరించాలని, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని భైంసా టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

– భైంసా టౌన్ పోలీసులు

## పద్య పఠనం తో తెలుగు వికాసంరాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

తెలుగు భాష గొప్పదనం పద్య పఠనం తోనే తెలుస్తుందని తెలుగు భాష వికాసానికి పద్య పఠనం దోహదం చేస్తుందని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు.తెలుగుభాషాఫోరం రాయికల్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులు మండలస్థాయి పద్యపఠన పోటీ నిర్వహించారు.

విద్యార్థుల్లో తెలుగు భాషా సౌందర్యాన్ని, ప్రాచీన పద్య సాహిత్య పరిమళాలను, నైతిక విలువలను పెంపొందించేందుకు 'పద్యపఠన పోటీ తోడ్పడుతుందని ఫోరం కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ తెలుగు భాష ప్రాముఖ్యత ను వివరించారు.

రాయికల్ మండలస్థాయి పద్యపఠన పోటీలో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం.పి.కృపాకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమైతాపూర్ ద్వితీయ స్థానంయస్.వైష్ణవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాల జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం.షైనీ శ్రీ యంపియుపియస్ అయోధ్య ద్వితీయ స్థానంబి.వినీలా శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ సాధించారని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు.విజేతలకు బహుమతులు, పాల్గొన్నవారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు గా తెలుగు సామెతలు జానపదాలు అందిస్తున్న కైరం రమణ, ఉపాధ్యాయులు



వేల్పుల గంగారాజం ,ఐయిఆర్పి పి.సృజన వ్యవహరించగా ,వివిధ పాఠశాలలతెలుగు ఉపాధ్యాయులు, బి.శ్రీలత ,యస్.గంగారాజం, శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం న్యాయనిర్ణేతలను ఘనంగా సన్మానించారు

## గాంధీ చూపిన అహింసా శాంతి మార్గాలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకం.



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

గాంధీ చూపిన అహింస, శాంతి మార్గాలు ప్రపంచ దేశాలకే మార్గదర్శనమని, ప్రస్తుత యాంత్రిక పరిస్థితుల్లో మళ్లీ గాంధీ ఇజం అవసరం ఎంతైనా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే. అనిల్ కుమార్ అన్నారు. బుధవారం నాడు జిల్లా కలెక్టరేట్లో,గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్-2 నుండి అక్టోబర్ -2 వరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో గాంధీజీ సిద్ధాంతాలు, ఆలోచనలను వాళ్ల మనసులోకి ఎక్కేలా ప్రచారం చేసే గాంధీజీ మాసోత్సవాల కార్యక్రమాల పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాటి భారత దేశ స్వాతంత్ర సంగ్రామం, మొదలు నిన్న మొన్నటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రజలు అహింసాయుత శాంతి మార్గాల్లోనే విజయం సాధించారనేది నిత్య సత్యమని, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేక ప్రజా పోరాటాలు శాంతి ఉద్యమాలకు మహాత్ముడే ఆదర్శం అని పేర్కొన్నారు.ప్రముఖ సైకాలజిస్ట్ గాంధీజీ రీసర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ నేటి ఆధునిక యాంత్రిక జీవనంలో నిత్యం హింస ప్రవృత్తి, హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు అనేకం చోటుచేసుకుంటున్నాయని, ఉన్నత సాంస్కృతిక ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన భారతదేశం ఆత్మహత్యలు, నిరక్షరాస్యత, అవినీతిలో ముందంజలో ఉండటం బాధాకరమని, ఇటువంటి పరిస్థితులకు పరిష్కార మార్గాలుగా మనం మళ్లీ మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ క్రమంలో భారతదేశం ఒక సంపూర్ణమైన ఎదుగుదలతో కూడిన, వికాసంతో పరిణితి చెందిన మనస్తత్వం గల యువతి యువకులుగా ఎదగడానికి, కౌమార దశలో సరైన మార్గ నిర్దేశం చేస్తూ విద్యార్థులను జాగృతం చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం గాంధీజీ మాసోత్సవాలు నిర్వహిస్తూ విద్యార్థులను ఒక మంచి ఆలోచనల దిశగా పయనించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ముందుగా గాంధీజీ ఆలోచనలు సిద్ధాంతాలను ప్రచారం చేసే కార్యక్రమాలను నిర్వహించి, ప్రతి జిల్లాలో ప్రపంచ శాంతి గాంధీ మార్గం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు అక్టోబర్ రెండవ తారీకు నాడు గాంధీ జయంతి రోజున బహుమతులు ప్రశంస పత్రాలు ఆయా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ మరియు సమాజంలోని మేధావులు, సామాజికవేత్తలు సహకరించి దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో కేసు ల పరిష్కారానికి చొరవ చూపాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళి మోహన్

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లాలో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మురళి మోహన్ పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు కార్యదర్శి ఆధ్వర్యంలో న్యాయ వాదులతో కోర్టు ప్రాంగణంలో సన్నాహక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ కేసులకు సంబంధించి ఫిర్యాదుదారుల తరపు న్యాయవాదులు, బీమా (ఇన్సూరెన్స్) సంస్థల న్యాయవాదులను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మురళి మోహన్ మాట్లాడుతూ..

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న మోటారు వాహన ప్రమాద నష్టపరిహార కేసులను రాజీమార్గం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

బాధితులకు తగిన న్యాయమైన నష్టపరిహారం సత్వరమే అందేలా ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, వారి న్యాయవాదులు స్పందించి లోక్ అదాలత్ కు సహకరించాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ నాటికి ఎక్కువ సంఖ్యలో క్లెయిమ్‌లు పరిష్కారమయ్యేలా ముందస్తుగానే ప్రీ లోక్ అదాలత్ లు ఈ నెల 7 మరియు 8 వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున రాజీకి సిద్ధమైన కేసుల వివరాలను న్యాయవాదులు ఐదవ తేదీ లోపు న్యాయ సేవా సంస్థలో అందించాలని కోరారు. ఈ ప్రీ లోక్ అదాలత్ ద్వారా పిటిషనర్లు, ఇన్సూరెన్స్ కంపెనీల మధ్య సంప్రదింపులు జరిపి సత్వర పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చే తీర్పులపై అప్పీలు ఉండదని, కోర్టు ఫీజు కూడా




రీఫండ్ అవుతుందని, ఇరువర్గాలకు ఇది ఎంతో ప్రయోజనకరమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి స్వాతి మురారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సత్యనారాయణ, మరియు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు పేదలకు అన్నదానం ఏర్పాటు. -యూత్ అధ్యక్షులు నక్కా శ్రీనివాస్, బంటు క్రిస్టఫర్.

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

యర్రగొండపాలెం వివేకానంద సెంట్రల్ లో పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ కి జన్మదిన వేడుకలు సందర్భంగా జనసేంన పార్టీ యూత్ అధ్యక్షులు నక్కా. శ్రీనివాస్, జన సేన సీనియర్ నాయకులు బంటు క్రిస్టఫర్, జనసేనకులు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ చేసి,అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి ఫ్లెక్సీలతో జన నాయకులతో ప్రజలు,ఇక్కడ పండగ వాతావరణం నెలకొంది. అలాగే భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. హోరా హోరీగా పార్టీ కార్యాలయం నుండి జాతీయ రహదారి కూడలి సెంటర్ వరుకు బైక్ ర్యాలీ చేశారు. అంతేగాకుండా నక్కా. శ్రీనివాస్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం జన సేన అధినేత పవన్ కళ్యాణ్ అంటే తనకి చాలా ఇష్టం, చెప్పలేనంత అభిమానం ఉంది అన్నారు.ప్రతి సంవత్సరం తన సొంత ఖర్చులతో ఇలాంటి కార్యక్రమాలు జనసేనకులతో కలిసి మరెన్నో చేస్తా అన్నారు.జై పవన్ కళ్యాణ్ జై జై పవన్ కళ్యాణ్ అని నినాదం చేశారు.ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా మండల అధ్యక్షులు వల్లెం. చెన్నెకేశవులు, సూరిశెట్టి. హరీష్ అడ్వకేట్, కటారి. అచ్చయ్య, కుడుముల. బాబు, కోటా. సుధాకర్, సానే. హేమంత్ నాయుడు విభజన విభాగం, పసుపు లేటీ. జల్సా, ఆకుల. నరేంద్ర నాయుడు, ఉలవ ప్రవీణ్ నాయుడు, పి. శ్రీను, యస్. వెంకీ, నక్కా. అంజనేయులు, మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## నూతన క్యాలెండర్స్ బహుకరణ




ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఎంపీయుపిఎస్ సింగారం పాఠశాలలో సింగారం గ్రామానికి చెందిన రవి-శ్రావణి దంపతులు 5000 రూపాయల విలువైన నూతన క్యాలెండర్లు అందించడం జరిగింది.వారికి పాఠశాల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు ధీటుగా,మన సింగారం పాఠశాల ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని,అందుకే పాఠశాల మీద ప్రేమతో ప్రభుత్వ విద్యార్థులు దేనికి తీసిపోరని,నూతన క్యాలెండర్లు ఇవ్వడం జరిగింది అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అదేవిధంగా దాతలు ఇంకా ముందుకు వచ్చి మన పాఠశాల అభివృద్ధిలో భాగం పంచుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వినయకుమార్ అధ్యక్షత వహించగా, పాఠశాల ఉపాధ్యాయ బృందం డి.నరేష్ , పి.శ్రీనివాసులు మరియు అంగన్వాడి టీచర్ కె.పద్మ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆలూరు లో ఘనంగా ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలు.

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఆలూరు నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

జనసేన పార్టీ ఇంచార్జ్ రేసులో ఉన్న వీరమహిళ నాగవేణి అలియాస్ లేఖ, మరియు ఇన్చార్జి రైస్ లో ఉన్న లాయర్ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం బళ్లారి రోడ్డులోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ థియేటర్ వద్ద నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాగవేణి అలియాస్ లేఖ విలేకరుల సమావేశంలో మాట్లాడుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా ఆ దేవుని ప్రార్థించామన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఆలూరులో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం వీరమహిళలు మరింత పెద్ద ఎత్తున



ముందుకు వచ్చి జనసేన పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పెద్దహోతురు రాజు,చంద్రమౌళి,రంగస్వామి, సునీల్, లింగ, భాషా, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం.. పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన జనసేన కార్యకర్తలు..



నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:

జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి నాచారం డివిజన్‌లోని సిడిఎస్ భవనంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిహారిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత మరింతగా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ జనసేన నాయకులు రామకృష్ణారెడ్డి, జమ్మల మధు, సోమేశ్, కే. మధు, సాయికిరణ్, వి. మధు, సారయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెలెంట్లేస్ ఫైటర్ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సెప్టెంబర్ 2 వ తారీఖున నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో ఘనంగా నిర్వహించారు



ముఖ్య అతిథిగా మహిళ విభాగం మండల అధ్యక్షురాలు గాలి వెంకటరమణ పాల్గొన్నారు



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఈ కార్యక్రమం లో విజయపురి సౌత్ గ్రామ అధ్యక్షులు రాహుల్ పాల్గొన్నారు

విజయపురి సౌత్ ప్రాజెక్ట్ హాస్పిటల్ లో రోగులకు పాలు పండ్లు భోజనం మత్స్యకార అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు చేతుల మీదుగా రోగులకు పంపిణీ చేశారు స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొణిదల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు అనంతరం సాగర్ తిరనా కొలువుదిరిన సాగరమాత పుణ్యక్షేత్రం వద్దకు చేరుకొని అక్కడ బిక్షాటన చేస్తున్న యాచికులకు భోజనం పండ్లు పంపిణి చేసారు డిజె సౌండ్స్ తో బైక్ ర్యాలీ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో పండు...బన్ను....రాహుల్.. తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## అంకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో నిర్వహించిన అంకాలమ్మ సావ, కాటమయ్య స్వామి ఉత్సవాల్లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని అంకాలమ్మ తల్లికి, కాటమయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రవీంద్ర కుమార్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరం నిర్వహించే అంకాలమ్మ సావ కార్యక్రమాల్లో తాను పాల్గొంటున్నానని తెలిపారు. అంకాలమ్మ తల్లి ఈ ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ప్రజలంతా పండగలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ పండగ శుభాకాంక్షలు తెలిపారు.అంకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, చిత్రియాల గ్రామంలో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్



నాయక్, స్థానిక సర్పంచ్ చాట్ల చిరంజీవి, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,రమావత్ మోహన్ కృష్ణ, సర్పంచ్ సత్యనారి గౌడ్,కేతావత్ శంకర్ నాయక్, రామావత్ రమేష్ నాయక్, కేతావత్ హరిలాల్,రాములు గౌడ్, పాపయ్య గౌడ్, వాజిద్ పాషా,ప్రశాంత్, పవన్,అందుగుల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ స్థిరాస్తి పత్రాల కేసుల్లో అప్పటి కీసర సబ్-రిజిస్ట్రార్ అరెస్ట్

### 11 నకిలీ గృహ రుణ లావాదేవీలతో రూ.4.11 కోట్ల మోసం కేసులో కీలక పరిణామం..పలు కేసుల్లో జ్యుడీషియల్ రిమాండ్



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు స్థిరాస్తి మోసం, నకిలీ పత్రాలు, మోసపూరిత రిజిస్ట్రేషన్ కేసుల దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నకిలీ, కల్పిత మరియు తారుమారు చేసిన స్థిరాస్తి పత్రాల రిజిస్ట్రేషన్లకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి కీసర సబ్-రిజిస్ట్రార్, కీసర ఎస్ఆర్‌వోకు చెందిన A9 మహమ్మద్ యూసుఫ్-ఉర్-రహ్మాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.723/2021, 195/2023, 241/2025, 419/2025, 714/2025, 928/2025, 84/2026 తదితర కేసుల దర్యాప్తులో ఆయన పాత్రపై కీలక ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుల్లో నకిలీ స్థిరాస్తి పత్రాలు, తప్పుడు లింక్ డాక్యుమెంట్లు, ఇంపర్సనేషన్, ఊూ/ూఊూ పత్రాలు తదితరాలను ఉపయోగించి మోసపూరిత రిజిస్ట్రేషన్లు జరిపినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

రూ.4.11 కోట్ల గృహ రుణాల మోసం

క్రైం నెం.928/2025 దర్యాప్తులో వ్యవస్థీకృత స్థాయిలో గృహ రుణాల మోసం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులను రుణగ్రహీతలుగా వినియోగించి, వారి పేర్లపై నకిలీ లేదా తారుమారు చేసిన స్థిరాస్తి పత్రాలను సృష్టించి వివిధ బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల నుంచి రుణాలు పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఇప్పటివరకు 11 మోసపూరిత గృహ రుణాల లావాదేవీల ద్వారా సుమారు రూ.4.11 కోట్లను మోసపూరితంగా పొందినట్లు పోలీసులు గుర్తించారు.

కీసర ఎస్ఆర్‌వోలో జరిగిన పలు రిజిస్ట్రేషన్లపై దర్యాప్తు దర్యాప్తులో భాగంగా కీసర సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన పలు వివాదాస్పద రిజిస్ట్రేషన్లను పోలీసులు పరిశీలించారు. ముఖ్యంగా 2021, 2022 సంవత్సరాల్లో నమోదైన కొన్ని సేల్ డీడ్‌లను నిందితులు తరువాత బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల వద్ద టైటిల్, సెక్యూరిటీ పత్రాలుగా ఉపయోగించి గృహ రుణాలు పొందినట్లు దర్యాప్తులో



వెల్లడైంది.రిజిస్ట్రేషన్ రికార్డులు, వివాదాస్పద సేల్ డీడ్లు, ఊూ/ూఊూ పత్రాలు, థంబ్ ఇంప్రెషన్లు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర నిందితుల వెల్లడింపులు తదితర ఆధారాల ఆధారంగా అప్పటి సబ్-రిజిస్ట్రార్ పాత్రపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సెప్టెంబర్ 1న అరెస్ట్

A9 మహమ్మద్ యూసుఫ్-ఉర్-రహ్మాన్ పాత్రకు సంబంధించిన ఆధారాలు వెలుగులోకి రావడంతో సెప్టెంబర్ 1వ తేదీ సాయంత్రం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం చట్టప్రకారం అరెస్ట్ చేసి సంబంధిత కేసుల్లో గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడి నివాసంలో నిర్వహించిన తనిఖీల్లో సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాల ప్రతులు, ఇతర కీలక డాక్యుమెంటరీ ఆధారాలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

EMIలు చెల్లిస్తూ బ్యాంకులను నమ్మించే ప్రయత్నం

మోసం వెలుగులోకి రాకుండా రుణాలు మంజూరైన తర్వాత కొంతకాలం ఈఎంఐ లు చెల్లించి, అనంతరం ఉద్దేశపూర్వకంగా చెల్లింపులు నిలిపివేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. బ్యాంకులు డిఫాల్ట్ నోటీసులు జారీ చేసి సంబంధిత ఆస్తులను పరిశీలించిన సమయంలో కొన్ని ఆస్తులు వాస్తవంగా ఉనికిలో లేకపోవడం, సర్వే నెంబర్లు, ప్లాట్ నెంబర్లు, ఇతర వివరాలను తారుమారు చేయడం, నకిలీ లింక్ డాక్యుమెంట్లు వినియోగించడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

డిజిటల్, బయోమెట్రిక్ ఆధారాల పరిశీలన

ప్రస్తుతం కీసర ఎస్ఆర్‌వోలోని ఒరిజినల్ రిజిస్ట్రేషన్ రికార్డులు, వివాదాస్పద సేల్ డీడ్లు, జి పి ఏ / ఏ జి పి ఏ పత్రాలు, థంబ్ ఇంప్రెషన్, బయోమెట్రిక్ రికార్డులు, ఫోటోలు, బ్యాంకు లోన్ ఫైళ్లు, టైటిల్ వెరిఫికేషన్ నివేదికలు, మార్టేజ్ పత్రాలు, కేవైసీ వివరాలు, బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలను




పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

అలాగే ఏ9తో పాటు ఇతర నిందితుల మధ్య జరిగిన కమ్యూనికేషన్లు, ఆర్థిక లావాదేవీలు, సంబంధాలను నిర్ధారించేందుకు డిజిటల్, ఎలక్ట్రానిక్ ఆధారాలను కూడా చట్టపరమైన విధానంలో సేకరించి విశ్లేషిస్తున్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని, నేరం ద్వారా వచ్చిన డబ్బు, ఆస్తులను గుర్తించడంతో పాటు మరిన్ని మోసపూరిత లావాదేవీలు జరిగాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

ప్రజలకు కీసర పోలీసుల హెచ్చరిక

స్థిరాస్తి కొనుగోలు, రిజిస్ట్రేషన్ లేదా గృహ రుణాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీసర పోలీసులు సూచించారు. ఆస్తి టైటిల్, లింక్ డాక్యుమెంట్లు, సర్వే నెంబర్లు, ప్లాట్ నెంబర్లు తదితర వివరాలను రెవెన్యూ రికార్డులు, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, సంబంధిత బ్యాంకులు లేదా హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలియని వ్యక్తుల మాటలు నమ్మి తమ పేర్లపై రుణాలు తీసుకోవద్దని, నకిలీ పత్రాలు లేదా అనుమానాస్పద స్థిరాస్తి లావాదేవీలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఈ కేసుల దర్యాప్తు మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతీ, ఐపీఎస్ పర్యవేక్షణలో, జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి మార్గదర్శకత్వంలో, కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, ఎస్ఐ ఎస్. అనిల్ కుమార్ మరియు కీసర పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్నారు. కేసు దర్యాప్తు బృందాన్ని మల్కాజ్గిరి జోన్ డీసీపీ సీహెచ్ శ్రీధర్, ఐపీఎస్ అభినందించారు.

## జగిత్యాలలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన కార్యాలయంలో కేక్ కటింగ్..

### భారీ రక్తదాన శిబిరం, మెడికల్ హెల్త్ చెకప్‌లు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు: బెక్కం జనార్ధన్



ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జగిత్యాల లో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవే లక్ష్యంగా భారీ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బెక్కం జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు



జనసైనికులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానానికి స్ఫూర్తి అని అన్నారు. ఆయన జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా రక్తదానం వంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడంఅభినందనీయమన్నారు. ఒక్క యూనిట్ రక్తం కూడా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని, యువత మరింతగా సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రక్తదాన శిబిరంతో పాటు మెడికల్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న వారికి వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు.జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ జనసేన పార్టీ తరఫున బెక్కం జనార్ధన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సేవా కార్యక్రమాలతో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించడం ద్వారా జనసేన కార్యకర్తలు తమ అభిమాన నాయకుడిపై ఉన్న అభిమానం, సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

## ఒ అభాల అర్ధనాథాలతో అత్యాచార హింసకాండ కు బలియితే కారకులు ఎవరు కాలం సాక్షిగా ఏ కలంతో రాయాలి ఈ చరిత్రను ఈ చీకటి కథలో ముగించాలి

ట్రైనెట్ న్యూస్ 02 ఆగస్ట్ 2026

ఉయ్కా శిరీష పై జరిగిన అత్యాచారాధ్యాయిత్యాన్ని అత్యాకాండని తీవ్రంగా ఖండిస్తున్నాం ఆదివాసి పి వి టీజీల రాష్ట్ర ఐక్యవేదిక కార్యనిర్వాహణ కార్యదర్శి కురుశంగా వేణు మరియు ఆదివాసి పివిటిజల రాష్ట్ర ఐక్యవేదిక మహిళా అధ్యక్షురాలు హడావి మంజుల

ఆదివాసీ అమాయకురాళ్లపై అత్యాచార ఘటనలు ఇంకా వెలువెత్తుతూనే ఉన్నాయని హైదరాబాద్ అందుబాటులో దూరంలో వైద్యశాలలో ఆదివాసి విద్యార్థినిపై జరిగిన అత్యాచార అగహిత్య హత్యాకాండము తీవ్రంగా ఖండించడమే కాకుండా దోషులను బహిరంగంగా కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు అన్నారు మహిళలపై జరుగుతున్న హత్యాకాండలను ఎప్పటికప్పుడు పత్రికల్లో ఎండగడుతున్నప్పటికీ ""ప్రభుత్వాలకు పట్టవా సంరక్షణ లోపం కాదా ఆదివాసిగూడశీలో దీపమై వెలిగాల్సిన ఒక మహిళ అభాల అర్ధనాథాలతో అత్యాచార హింసకాండ కు బలియితే కారకులు ఎవరు కాలం సాక్షిగా ఏ కలంతో రాయాలి ఈ చరిత్రను ఈ చీకటి కథలో ముగించాలి ""



అంటే ప్రభుత్వం ఉందా లేదా వారిపై కఠినమైన చర్యలను తీసుకోవాలని పిలుపునిచ్చారు బాధితురాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా మరియు కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అలాగే దీని వెనుక ఎంత మంది పెద్దవారు ఉన్నా వారిని కఠినంగా శిక్షించి ఉరితీయాలి అన్నారు మరియు ఈ కేసును సిబిసిఐడి ద్వారా ఎంక్వయిరీ చేయించి వెంటనే దుండగులపై చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు దిశా లాంటి చట్టాలు ఉన్నప్పటికీ పోకిరీల ఆగడాలు ఎక్కువయ్యానీ అని రాష్ట్రంలో డ్రగ్స్ ప్రావీణ్యత మత్తు పదార్థాలు హరికట్టాలని ముఖ్యంగా మహిళ శిశు బాలికల సంరక్షణ ప్రధాన ధ్యేయంగా ప్రయాణించాలని బాధితురాలకు న్యాయం జరిగే వరకు గ్రామ గ్రామాన శిరీషకు నివాళులు అర్పిస్తూనే నిరసనలు తెలియజేస్తామని వారికి న్యాయం జరిగే వరకూ రాస్తారోకోలు ధర్నాలు తప్పవని యుద్ధ ప్రతిపాదికన ఇట్టి సమస్యను ప్రభుత్వం ప్రత్యేక కోణంలో చూసి వెంటనే పరిష్కారం మార్గాలు చేయాలని బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి కోరారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు రూపా దివ్య మీనా యోగిత కనక తదితరులు పాల్గొన్న రు